మన
# నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక
RNI : TGTEL / 25 / A4284



రిపోర్టర్లు కావలెను
మన నేషనలిస్ట్ వాయిస్
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న నేషనలిస్ట్ వాయిస్ మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9666023180.8096660656 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.



ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 135 | 12 ఆదివారం, ఏప్రిల్ 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-

హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం




## 200కు పైగా సీట్లలో గెలిస్తున్నాం

**ద్రవిడియన్ మోడల్ 2.0 ప్రభుత్వ ఏర్పాటు**
**ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ధీమా**

**చెన్నై,ఏప్రిల్11 నేషనలిస్ట్ వాయిస్**

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే సారథ్యంలోని సెక్యులర్ ప్రొగ్రెసివ్ అలయెన్స్ 200కు పైగా సీట్లు గెలుచుకుంటుందని ఆ పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తెలిపారు. అన్నాడీఎంకే ఎలాంటి సిద్దాంతాలు లేకుండా ఢిల్లీలోని బీజేపీకి మరబొమ్మలా మారిందని అన్నారు. తమ ఐదేళ్ల ద్రవిడియన్ తరహా పాలనలో లెక్కలేనన్ని సంక్షేమ పథకాలు అమలు చేశామని, కలైంజ్ఞర్ మహిళా సాధికారతా పథకం కింద నెలకు రూ.1000 ఆర్థిక సాయం, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, పాఠశాల పిల్లలకు బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్, రెండు లక్షల మంది రైతులకు ఉచిత విద్యుత్ కనెక్షన్లు ఇచ్చామని చెప్పారు. 'ప్రజలకు మా పార్టీ పట్ల అపారమైన ప్రేమ, నమ్మకం ఉన్నాయి. సెక్యులర్ ప్రొగ్రెసివ్ అలయెన్స్ 200కు పైగా సీట్లలో గెలిచి ద్రవిడియన్ మోడల్ 2.0 ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది' అని స్టాలిన్ తెలిపారు. కాంగ్రెస్‌తో సీట్ల పంపకాల వ్యవహారంలో ఈసారి సంక్లిష్టంగా మారడంపై అడిగినప్పుడు, సీట్ల కేటాయింపు విషయంలో అలాంటివి మామూలేనని, అయితే చర్చలు సుహృద్భావ వాతావరణంలో ముగిసాయని చెప్పారు.

## దక్షిణాది రాష్ట్రాలను బలహీన పరచే కుట్ర

- నియోజకవర్గాల పునర్విభజనలో అంతరం
- 2011 జనాభా లెక్కల ఆధారంగా పునర్విభజన సరికాదు
- 42 శాతం రిజర్వేషన్ బిల్లు కేంద్ర వద్ద పెండింగ్
- బీసీ సబ్ ప్లాన్ అంశంపై ఆలోచన చేస్తాం
- రవీంద్రభారతిలో పూలే ద్విశతాబ్ది జయంతి వేడుకల్లో డిప్యూటీ భట్టి



**హైదరాబాద్,ఏప్రిల్11 నేషనలిస్ట్ వాయిస్**

కుల గణన చేస్తామని ప్రకటించిన కేంద్రం ఆ లెక్కలు పరిగణలోకి తీసుకోకుండా 2011 జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన చేపడితే దక్షిణాది రాష్ట్రాల ఉనికే ప్రశ్నార్థకంగా మారుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం ఆయన రవీంద్ర భారతి తో ఏర్పాటు చేసిన మహాత్మా పూలే ద్విశతాబ్ది జయంతి వేడుకల సందర్భంగా ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ 2011 జనాభా లెక్కల ప్రకారం మాత్రమే పరిగణలో తీసుకొని నియోజకవర్గాల పునర్విభజన చేపడితే దక్షిణాది అవసరం లేకుండానే కేంద్రంలో ప్రభుత్వాలు ఏర్పడతాయని తెలిపారు. కుల గణన చేయకుండా నియోజకవర్గాల విభజన చేపడితే ఫలితం మరోరకంగా ఉంటుందని డిప్యూటీ సీఎం అన్నారు. దక్షిణాది రాష్ట్రాలు పెద్ద ఎత్తున సామాజిక మార్పునకు నాంది పలుకుతున్నాయని, కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నాయని ద్రవిడ రాష్ట్రాలను బలహీన పరిచేందుకు కేంద్రం నుంచి వచ్చే పన్నుల వాటాలో భారీగా తగ్గింపులు చేశారని డిప్యూటీ సీఎం

## అవినీతిపై ఆధారాలు ఉంటే చూపాలి

**పారదర్శకంగానే మేడారం గద్దెల నిర్మాణం**
**సెల్‌ఫోన్ కొనుగోళ్లపైనా కువిమర్శలు తగవు**
**మంత్రి సీతక్క మరోమారు గట్టిగా జవాబు**

**ములుగు,ఏప్రిల్11 నేషనలిస్ట్ వాయిస్**



మేడారం సమ్మక్క- సారక్క అమ్మవార్ల గద్దెల పునర్నిర్మాణ పనుల్లో ఎక్కడ అవినీతి జరగలేదని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. గ్దదెల పున: నిర్మాణ పనుల్లో అవినీతి జరిగిందని అంటున్నారని.. ఆధారాలు ఉంటే చూపించాలని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. అవసరమైతే సీబీఐ విచారణ జరపాలని సూచించారు.శనివారం ములుగులో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పర్యటించారు. మహేశ్ గౌడ్‌కు గట్టమ్మ దేవాలయం వద్ద మంత్రి సీతక్క, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. గట్టమ్మ దేవాలయంలో మహేశ్ కుమార్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గట్టమ్మ దేవాలయం నుంచి భారీ బైక్ ర్యాలీగా ములుగు పట్టణ కేంద్రానికి నాయకులు, కార్యకర్తలు బయలుదేరారు.

## పూలే ఆశయాలకు కాంగ్రెస్ తూట్లు

**విద్యారంగం పూర్తిగా అస్తవ్యస్తం**
**అక్షరాస్యతలో వెనకబడుతున్న తెలంగాణ**
**కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రకటన**



**హైదరాబాద్,ఏప్రిల్11 నేషనలిస్ట్ వాయిస్**

ప్రముఖ సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే ద్విశతాబ్ది జయంతి సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఘనంగా నివాళులర్పించారు. అణచివేతపై తిరుగుబాటుకు కేరాఫ్ అడ్రస్.. బడుగు, బలహీన వర్గాలకు కొండంత ధైర్యం... మహాత్మా జ్యోతి రావు పూలే అని వ్యాఖ్యానించారు. ఈ మేరకు బండి సంజయ్ ఓ ప్రకటన విడుదల చేశారు. ఏ సమాజమైతే చదువు పరంగా, ఆర్థికంగా ఎదుగుతుందో అప్పుడే ఆ సమాజం అభివృద్ధి చెందుతుందని ఆశించిడమే కాకుండా అందుకోసం చివరిదాకా కృషి చేసిన మహనీయుడు పూలే అని కొనియాడారు. ఛత్రపతి శివాజీ మహారాజ్‌ను అభిమానించే జ్యోతిరావు పూలే కుల వివక్షపై అలుపెరగని పోరాటం చేశారని కీర్తించారు. ఆ రోజుల్లోనే వితంతు పునర్వివాహాలు జరపడంతోపాటు బాల్యవివాహాలకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారని ప్రశంసించారు. మహిళల చదువు కోసం నిరంతరం పాటుపడ్డారని తెలిపారు.

## హోర్ముజ్ దాటిన మరో భారతీయ నౌక

**కాల్‌ఉప విరమణ తరవాత**
**ఇదే తొలి ప్రయాణం**

**న్యూఢిల్లీ,ఏప్రిల్11(ఆర్ఎన్ఎ):**


యూఎస్, ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరాక తొలిసారిగా ఒక భారత రిజిస్టర్డ్ నౌక హోర్ముజ్ జలసంధిని సురక్షితంగా దాటింది. ఎల్‌పీజీతో బయలుదేరిన జగ్ విక్రమ్ నౌక శుక్రవారం రాత్రి జలసంధిని దాటినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. దీంతో, మార్చి నుంచి ఇప్పటివరకూ హోర్ముజ్‌ను దాటిన భారత సరకు రవాణా నౌకల సంఖ్య 9కి చేరింది. అంతేకాకుండా, ప్రస్తుతం పర్షియన్ గల్ఫ్ జలాల్లో మరో 15 భారత రిజిస్టర్డ్ నౌకలు ఉన్నాయి. ఇవి కూడా త్వరలో హోర్ముజ్‌ను దాటనున్నట్టు తెలుస్తోంది. శనివారం మధ్యాహ్నానికి జగ్ విక్రమ్ నౌక హోర్ముజ్‌కు తూర్పున ఉన్న గల్ఫ్ ఆఫ్ ఒమాన్ జలాల్లో ప్రయాణిస్తోంది. ఈ నౌకలో సుమారు 20 వేల టన్నుల ఎల్‌పీజీ ఉన్నట్టు సమాచారం. మధ్యస్థాయి సరకు రవాణా సామర్థ్యం కలిగిన ఈ నౌక ముంబైలోని గ్రేట్ ఈస్టర్న్ కంపెనీకి చెందినది. మరికొన్ని రోజుల్లో ఈ నౌక భారత్‌కు చేరుకుంటుంది.

## బెంగాల్లో తృణమూల్‌కు ఓటమి భయం

**అందుకు బిజెపిపై దాడులకు తెగిస్తున్నారు**
**బెంగాల్ ప్రచార సభలో ప్రధాని మోడీ**

**కోల్‌కతా,ఏప్రిల్11 నేషనలిస్ట్ వాయిస్**

పశ్చిమ బెంగాల్‌లో భారతీయ జనతా పార్టీకి పెరుగుతున్న ప్రజా మద్దతును చూసి తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) భయాందోళనలో ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. శనివారం రాష్ట్రంలో జరిగిన ఒక బహిరంగ సభలో పాల్గొన్న మోదీ, ప్రస్తుత అధికార పార్టీ తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో బీజేపీకి లభిస్తున్న ఆదరణను చూసి మమతా బెనర్జీ నేతృత్వంలోని ప్రభుత్వం భయాందోళనలకు గురవుతోందని ప్రధాని పేర్కొన్నారు. ఓటమి భయంతోనే టీఎంసీ నేతలు అరాచకాలకు పాల్పడుతున్నారని ఆయన విమర్శించారు. బీజేపీ అధికారంలోకి వస్తే మహిళలకు భద్రత కల్పిస్తామని, రాజకీయ హింసలో పాల్గొన్న వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.



### మహాత్మా జ్యోతిబా ఫులే 200వ జయంతి

**పార్లమెంట్ ప్రాంగణంలో రాహుల్‌తో మోడీ సంభాషణ**

**న్యూఢిల్లీ,ఏప్రిల్11 నేషనలిస్ట్ వాయిస్**

మహాత్మా జ్యోతిబా ఫులే 200వ జయంతి సందర్భంగా పార్లమెంటు ప్రాంగణంలో శనివారంనాడు ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. ప్రేరణా స్థల్ వద్ద నివాళులు అర్పించేందుకు వచ్చిన ప్రధానమంత్రి మోదీ, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కొద్దిసేపు సంభాషించు కున్నారు.

## ఆలస్యంగా ఇస్లామాబాద్ చర్చలు

**దౌత్యం విఫలం అయితే పంథా మార్చుకుంటామన్న ట్రంప్**

**ఇస్లామాబాద్,ఏప్రిల్11 నేషనలిస్ట్ వాయిస్**



యూఎస్, ఇరాన్‌ల మధ్య ఇస్లామాబాద్ వేదికగా చర్చలు ఎట్టకేలకు ప్రారంభమయ్యాయి. చర్చలకు ముందే ఇరాన్ పలు షరతులు విధించిందన్న వార్తల నేపథ్యంలో దాదాపు ఐదు గంటల ఆలస్యంగా చర్చలు ప్రారంభం అయ్యాయి. ఈ నేపథ్యంలో యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక హెచ్చరికలు చేశారు. ఇరాన్‌లో నిజాయతీ ఎంత ఉందో గమనిస్తుంటానని అన్నారు. చర్చల ఫలితం ఎలా ఉంటుందో తాను చెప్పలేనని కూడా అన్నారు. ఈ సందర్భంగా ఇరాన్‌పై ట్రంప్ విమర్శలు గుప్పించారు. ఇరాన్‌ను విఫలమవుతున్న దేశంగా అభివర్ణించారు. దౌత్యం విఫలమైతే యూఎస్ తన పంథాను పూర్తిగా మార్చుకుంటుందని అన్నారు. ఇరాన్‌తో మరింత కఠినంగా వ్యవహరించే అవకాశం ఉందని పరోక్షంగా సంకేతాలిచ్చారు. 'సమీప భవిష్యత్తులోనే హోర్ముజ్ తెరుచుకుంటుంది' అని కూడా చెప్పారు. హోర్ముజ్‌కు ప్రత్యామ్నాయాలు ఉన్న విషయాన్ని కూడా ప్రస్తావించారు.

## బిఆర్ఎస్‌లోకి వెళ్లి జీవన్ రెడ్డి తప్పు చేశారు

**కాంగ్రెస్ పట్ల ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ**
**టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్**

**ములుగు,ఏప్రిల్11 నేషనలిస్ట్ వాయిస్**



కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరి మాజీ మంత్రి జీవన్ రెడ్డి తప్పుచేశారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. ఇన్నాళ్లూ తమకంటే ఎక్కువగా బీఆర్ఎస్ అవినీతిపై మాట్లాడిన ఆయన ఆ పార్టీతో చేతులు కలపడం బాధాకరమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ముక్కలైందని.. ఆస్తుల కోసం కొట్టుకుంటున్నారని విమర్శించారు. బీజేపీకి తెలంగాణలో ఆదరణ లేదని అన్నారు. శనివారం ములుగు జిల్లాలో మహేశ్ కుమార్ గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇప్పటికే బిఆర్ఎస్‌లోకి వెళ్లిన వారి గతి ఏమయ్యిందో చూశామని అన్నారు. బిఆర్ఎస్‌లో కుటుంబానికే ప్రాధాన్యమని అన్నారు. కాంగ్రెస్ పట్ల ప్రజల్లో రోజురోజుకూ ఆదరణ పెరుగుతోందన్నారు. ఉన్నఫలంగా ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ 100స్థానాల్లో గెలుస్తుందని మహేశ్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు.

## ఎన్నికల కమిషన్‌తో బిజెపి కుమ్మక్కు

**తన అభ్యర్థిత్వాన్ని చెల్లకుండా చేసే యత్నం**
**ఎన్నికల ప్రచారసభలో మమతా బెనర్జీ విమర్శలు**



**కోల్‌కతా,ఏప్రిల్11 నేషనలిస్ట్ వాయిస్**

ఎన్నికల కమిషన్‌తో బీజేపీ కుమ్మక్కై భవనాపూర్ నుంచి తన అభ్యర్థిత్వాన్ని చెల్లకుండా చేసేందుకు ప్రయత్నించినట్టు పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ చెప్పారు. పశ్చిమ మేదినిపూర్ జిల్లాలోని కేషియారిలో శనివారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆమె మాట్లాడుతూ, తనపై తప్పుడు కేసులు బనాయించడం ద్వారా భవనాపూర్ నుంచి తన అభ్యర్థిత్వాన్ని చెల్లకుండా చేసేందుకు బీజేపీ ప్రయత్నించిందని అన్నారు. అయితే ఆ పార్టీ గేమ్ ప్లాన్‌ను టీఎంసీ కార్యకర్తలు, ప్రజలు భగ్నం చేశారని తెలిపారు. భవనాపూర్‌లో మమతా బెనర్జీపై బీజేపీ అభ్యర్థిగా సువేందు అధికారి పోటీలో ఉన్నారు.

# తిమ్మాపూర్ ఉప మండలం హిందూ సమ్మేళనం ఈనెల 18 న

## - శ్రీ అనంతపద్మనాభ స్వామి ఉత్సవ సమితి పేరిట కమిటీ ఏర్పాటు...ఆహ్వాన పత్రిక, గోడ ప్రతి ఆవిష్కరణ

కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్

తిమ్మాపూర్ ఉప మండలం ( అలుగునూరు, మహాత్మ నగర్, తిమ్మాపూర్, పోరండ్ల, రామకృష్ణ కాలనీ, ఇందిరానగర్, నుస్తులాపూర్, కొత్తపల్లి ) గ్రామాల హిందూ సమ్మేళనం ఈనెల 18వ తేదీ, శనివారం రోజున సాయంత్రం ఐదు గంటలకు రామకృష్ణ కాలనీ గ్రామపంచాయతీ సుభాష్ నగర్ పరిధిలోగల శ్రీ అనంతపద్మనాభ స్వామి దేవాలయ ప్రాంగణం , అంగారిక టౌన్ షిప్ వద్ద నిర్వహించనున్నారు. హిందూ సమ్మేళనం నిర్వహణ కోసం శ్రీ అనంత పద్మనాభ స్వామి ఉత్సవ సమితి పేరిట కమిటీని ఏర్పాటు చేశారు. ఉత్సవ సమితి అధ్యక్షులుగా బొంతల కళ్యాణ్ చంద్ర, కార్యదర్శిగా రామగుడు సంపత్, ఉపాధ్యక్షులుగా ఆకు మడుపుల నరేంద్ర స్వరూప్ , వంగల అంజిరెడ్డి , తుర్తి సంతోష్ , అలువాల మనోజ్ , రామిడి మహేందర్ రెడ్డి, కొత్త రాజిరెడ్డి , నాంపల్లి సత్యం , కొమ్మెర రామిరెడ్డి, కోశాధికారిగా దుర్శెటి మురళి, ప్రచార కార్యదర్శిగా కొట్టాల శ్రీనివాస్ , ఉప కార్యదర్శులుగా బట్టు కర్ణాకర్, వేల్పుల నరేష్, జక్కుల కుమారస్వామి , రోడ్డ మహేష్ , , గంగు లక్ష్మణ్, ఓంకార్ , నాంపల్లి రమణ , ఓద్నాల రాములు, ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ నేదునూరి ప్రసాద్, కొత్తూరి శ్రీనివాస్, కడార్ల శ్రీనివాస్ , చిందం అంజి , ఈనుగొండ అశోక్ రెడ్డి , ఎడ్ల భూమిరెడ్డి, చింతం శ్రీనివాస్ , సుగుర్తి జగదీశ్వర చారి , గడ్డం అరుణ్ ,శేఖర్ రెడ్డి, కమిటీ సభ్యులుగా గడప శేఖర్ , వినయ్ , సర్వేష్ , మధు , బాలరాజు ,జాప శ్రీనివాస్ రెడ్డి, వకుకలాభరణం శ్రీధర్ , జక్కుల అనిల్ , కడాల శ్రీను , జంగపల్లి నరసయ్య, దుర్శెట్టి అజయ్ , ఎడ్ల అంజిరెడ్డి, పొన్నాల తిరుపతి, బుట్టి వెంకటేష్ , ఎలుక మురళి , కుంట మల్ల ప్రేమ్ చంద్, కురాకుల స్వామి , ఎడ్ల జోగి రెడ్డి , వేల్పుల రవి , సంతోష్ రెడ్డి, సంపత్ రెడ్డి, సతీష్, వీరేందర్ , రాజేందర్ , లక్ష్మయ్య, కుమారస్వామి, లక్ష్మణ్ , వెల్ది అజయ్ , వెంకట్ , రోడ్డ శ్రీకాంత్, పుప్పాల సురేష్, ఎదలాపురం జగదీశ్వరి, ఆవుల కీర్తి , పొలం మల్లేష్, కొమ్మెర వెంకట్ రెడ్డి , వేల్పుల పద్మ, అలువాల వెంకటేష్ , తరుణ్ , వేణు చరణ్ , సుశాంత్ , ఆదిత్య , సాయికుమార్ , సాయి మణితేజ్ , రోడ్డ అశ్రిత్ , సుద్దాల సతీష్ , శ్రీకాంత్, ఓద్నాల పూర్ణచందర్, గడ్డం లక్ష్మణ్ , గోలి కృష్ణారెడ్డి , వెల్ది విజయ్ , సారదండ్ల శ్రీనివాస్ రెడ్డి , సిద్ధ చిరంజీవి , ఓదేలు, దీపిక లతోపాటు



ప్రత్యేక ఆహ్వానితులుగా 8 గ్రామాల సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఆలయ కమిటీ చైర్మన్లు , పూజారులతో హిందూ సమ్మేళన పూర్తి కమిటీని శనివారం రోజున ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సామాజిక సమరత తెలంగాణ ప్రాంత కార్యదర్శి పుల్లూరి రామారావు మాట్లాడుతూ హిందూ సమాజం నేడు కులం, వర్గాలుగా విడిపోయే పరిస్థితి ఉండకుండా , ఐకమత్యంతో ముందుకు కొనసాగాలనే ఉద్దేశంతో హిందూ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. హిందూ సంస్కృతిని, సాంప్రదాయాన్ని , సనాతన ధర్మాన్ని రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.సంఘం శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా పిలుపునిచ్చిన పంచ పరివర్తన్ కార్యక్రమాలు సామాజిక సమరత, మన సంస్కృతి సాంప్రదాయాలు, పర్యావరణ పరిరక్షణ, కుటుంబ ప్రబోధన్ , పౌర నియమావళి లను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని సూచించారు. ముఖ్యంగా సంఘ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా హిందూ సమ్మేళన కార్యక్రమాలు దేశవ్యాప్తంగా జరుగుతున్నాయని తెలిపారు. ఈనెల 18 శనివారం రోజున సాయంత్రం ఐదు గంటలకు తిమ్మాపూర్ ఉప మండలంలోని 8 గ్రామాల హిందూబంధువులందరూ కుటుంబం తో సహా హాజరై హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# జిల్లా కోర్టులో పూలే జయంతి వేడుకలు

కరీంనగర్ లీగల్ నేషనలిస్ట్ వాయిస్

కరీంనగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ఆవరణలో శనివారం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిపారు. అసోసియేషన్ అధ్యక్షులు గడ్డం లక్ష్మన్, ప్రధాన కార్య దర్శి కిరణ్ కుమార్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం లో జ్యోతి రావు పూలె చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాలు లర్పించారు. ఈసందర్బంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతు సమాజంలో అట్టడుగు స్థాయిలో ఉన్న వ్యక్తుల అభివృద్ధి పట్ల తనకున్న ఆలోచనలను ఆచరణలో పెట్టిన మహనీయుడని కొనియాడారు.అనంతరం స్వీట్ల పంపిణి గావించారు.ఈ కార్యక్రమం లో అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.




# అంబేద్కర్ జయంతి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్

కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో ఈనెల 14న నిర్వహించే అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్ ను కలెక్టర్ చిత్ర మిశ్రా.. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, నగర మేయర్ శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి, అల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి, వివిధ సంఘాల నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సభాధ్యక్షులు ఎలుక ఆంజనేయులు ,కార్యనిర్వాహక అధ్యక్షులు సుద్దాల లక్ష్మణ్, కాడే శంకర్, దామెర సత్యం, బోలుమల్ల సదానందం, ఈసరి రవికిరణ్, గంటల రేణుక, కొండ్రా స్వరూప, గోసికి అజయ్, గజ్జల ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.




# జ్యోతిబాపూలే స్ఫూర్తితో ముందుకు సాగుదాం

## చదువును నమ్ముకుని ఉన్నతంగా ఎదగాలి - కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ బ్యూరో నేషనలిస్ట్ వాయిస్

సమాజ సంఘసంస్కర్త, జ్ఞానమే వికాసమని చెప్పి బాలికల విద్య కోసం కృషి చేసిన మహాత్మా జ్యోతిబాపూలే స్ఫూర్తితో మనందరం ముందుకు సాగుదామని కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని శనివారం జిల్లా కేంద్రంలో శాతవాహన యూనివర్సిటీ వద్ద జ్యోతిబాపూలే విగ్రహానికి కలెక్టర్.. డీసీసీ అధ్యక్షుడు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం , కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, అదనపు కలెక్టర్ (రెవిన్యూ) లక్ష్మి కిరణ్, ఆర్డీవో మహేశ్వర్, నగరం మేయర్ శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లికలెక్టర్లి మాట్లాడారు. ఏప్రిల్ నెలలో మహనీయులు జన్మించారన్నారు. సమాజానికి పూలే అసమాన సేవలు అందించారన్నారు. చదువుతోనే సమాజంలో గుర్తింపు, గౌరవం సాధ్యమని.. చదువును నిర్లక్ష్యం చేయవద్దని యువతకు సూచించారు. ఆ రోజుల్లోనే చదువు గొప్పతనం తెలుసుకొని.. బాలికలకు విద్య అందించేందుకు పాఠశాలలు, అనాథల కోసం ఆశ్రమాలు ఏర్పాటు చేసిన మహనీయుడని పేర్కొన్నారు.చొప్పదండి ఎమ్మెల్యే లిమేడిపల్లి సత్యంలి మాట్లాడుతూ 200 ఏళ్ల కిందటే అన్ని సమస్యలకు చదువే పరిష్కారమని నమ్మి.. బాలికల విద్యను ప్రోత్సహించారని గుర్తు చేశారు. అంబేద్కర్ ముగ్గురు గురువుల్లో ఒకరైన పూలే కుల వివక్ష, అంటరానితనం, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పోరాటం చేశారని పేర్కొన్నారు. పూలే స్ఫూర్తితో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ సమాజంలో అంతరాలు తగ్గించేందుకు కృషి చేస్తుందని వివరించారు. అందులో భాగంగా యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేస్తుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అందరం కలిసి కృషి చేద్దామని పిలుపునిచ్చారు.సుడా చైర్మన్ లికోమటిరెడ్డి నరేందర్ రెడ్డిలి మాట్లాడుతూ చదువుతోనే జ్ఞానం లభిస్తుందని.. జ్ఞానంతో మన సమస్యలు మనమే పరిష్కరించుకుని శక్తి వస్తుందని పేర్కొన్నారు. తన భార్య సావిత్రిబాయి కి చదువు చెప్పి ఉపాధ్యాయురాలు చేసిన ఘనత ఆ మహనీయుడి సొంతమని గుర్తు చేశారు లిమేయర్ శ్రీనివాస్ మాట్లాడుతూలి అణగారిన వర్గాల అభ్యున్నతికి పూలే ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. సామాజిక అడ్డంకులను దాటుకుని బాలికలు చదువుకునేలా పాఠశాలలు ఏర్పాటు చేశారన్నారు.డిప్యూటీ మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ.. ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్న పూలే.. అన్నివర్గాల అభ్యున్నతికి కృషి చేశాడని వివరించారు. ఈ సందర్భంగా





పలువురు పూలే జీవితం గురించి వివరించారు. అనంతరం అంబేద్కర్, పూలే ఆలోచనలపై రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ కుల సంఘాల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# అక్షర జ్ఞానమే సమస్యలకు పరిష్కారం

ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ఏప్రిల్ 11

మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సభలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం సుబ్బయ్య టి వేణు. అక్షరమే ఆయుధం అని నమ్మి ఆచరించి చూపిన గొప్ప దార్శనికుడు మహాత్మ జ్యోతిరావు పూలేని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి టి వేణు అన్నారు . స్థానిక పెన్షనర్స్ భవన్లో జిల్లా అధ్యక్షులు ఎం సుబ్బయ్య అధ్యక్షతన జరిగిన పూలే జయంతి సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం రాకపోవడమే సామాజిక చైతన్యాన్ని కలిగించి తను ఆచరించి తనతో పాటు సావిత్రిబాయి పూలే ను దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా తయారుచేసిన గొప్ప సామాజికవేత్త మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు. సమావేశంలో ముందుగా పూలే చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ పూర్ణచంద్రావు ఆర్థిక కార్యదర్శి వెంకట్ నారాయణ కార్యదర్శిలు టీ జనార్దన్ ఖాజా మొయినుద్దీన్ నగర శాఖ నాయకులు జి ఆదినారాయణ రాధాకృష్ణ కృష్ణారావు వెంకటేశ్వర్లు ఆంజనేయులు రమణ యాదవ్ ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.






# 4వేల వ్యాసాల రచయిత రాంప్రదీప్

తిరువూరు, నేషనలిస్ట్ వాయిస్



వివిధ సామాజిక అంశాలపై నాలుగువేల వ్యాసాలు వ్రాసిన అతి కొద్ది మంది రచయితలలో ఒకరిగా, అదే విధంగా వేయి రోజులలో వేయి వ్యాసాలు వ్రాసిన వ్యాస రచయితగా( తెలుగు రాష్ట్రాలలో) తిరువూరుకు చెందిన జన విజ్ఞాన వేదిక ప్రతినిధిగా ఎం. రాంప్రదీప్ గుర్తింపు పొందారు. ఇటీవలి కాలంలో ఓ దినపత్రికకు శంకరం బాడీ సుందరాచారి పై రాసిన వ్యాసంతో ఈ గుర్తింపు పొందారు. తెలంగాణ రాష్ట్రంలో ఖమ్మం జిల్లా, ఎర్రుపాలెం మండలం, గుంటుపల్లి గోపవరంలో 1979 లో జన్మించిన రాంప్రదీప్ ఇప్పటివరకు 10 పుస్తకాలు, వందకు పైగా పుస్తక సమీక్షలు, కొన్ని కథలు, మరికొన్ని కవితలు వ్రాశారు. ఆయన వ్యాసాల్లో ప్రతిజ్ఞ చేద్దాం, మతం మతానికి ప్రత్యామ్నాయం కాదు, మరో సాంస్కృతిక పునరుజీవన ఉద్యమం అవసరం, మనిషిని మనిషిగా చూసేదే అంబేద్కర్ ఇజం, నాస్తికత్వం మత స్వేచ్ఛా వంటి వ్యాసాలు ప్రజాదరణ పొందాయి.

# విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించండి

గంపలగూడెం, నేషనలిస్ట్ వాయిస్

విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించండి ఎందుకంటే నాణ్యత కలిగిన విద్య, విద్యార్థులకు విద్య నేర్పడానికి అర్హులైన ,అనుభవజ్ఞులు అయిన అధ్యాపకులు, ఉచిత విద్య, విద్యార్థులకు కావలసిన అన్ని సౌకర్యాలు ప్రభుత్వ పాఠశాలలో ఉన్నందువలన విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించవలసిందిగా స త్యాలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయ బృందం విద్యార్థుల తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. శు క్రవారం సాయంత్రం సత్యాల పాడు గ్రామంలో జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయ ఉపాధ్యాయ బృందం ఇల్లు ఇల్లు తిరిగి విద్యార్థుల తల్లిదండ్రులను కలుసుకొని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపమని కోరారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలకు తమ పిల్లలను పంపడానికి సుముఖత చూపించారు.



# జ్యోతిరావు పూలే సేవలు చిరస్మరణీయం

## -సింగరేణి డైరెక్టర్లు సూర్యనారాయణ, వెంకటేశ్వర్లు





**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 11(నేషనలిస్ట్ వాయిస్):**

మహాత్మ జ్యోతిరావు పూలే సేవలు చిరస్మరణీయమని సింగరేణి డైరక్టర్(ఆపరేషన్స్)ఎల్.వి.సూర్యనారాయణ, డైరక్టర్(పి అండ్ పి)కే.వెంకటేశ్వర్లు అన్నారు. సింగరేణి కాలరీస్ కార్పొరేట్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి వేడుకలను సింగరేణి ప్రధాన కార్యాలయ హెచ్ఆర్డి కాన్ఫరెన్స్ హాల్ నందు శనివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. జనరల్ మేనేజర్(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జివి.కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలకు వారు ముఖ్యఅతిథులుగా పాల్గొని ప్రసంగించారు. మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకునేందుకు ఈ కార్యక్రమానికి ప్రత్యేక బడ్జెట్ను కేటాయించడం జరిగిందన్నారు. సామాజిక సంస్కర్త విద్యావేత్త అయిన మహాత్మా జ్యోతిరావు పూలే అణగారిన వర్గాల కోసం కుల వివక్ష లింగ అసమానతలకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేశారని ముఖ్యంగా మహిళల విద్య కోసం అవిశ్రాంతంగా శ్రమించారని అణిచివేత చర్యలకు వ్యతిరేకంగా దళితుల తరపున పోరాడారని వివరించారు. అందరం సమానత్వం పాటిస్తూ కలసి కట్టుగా ఉంటూ మహాత్మా జ్యోతిరావు పూలే నిర్దేశించిన మార్గాన్ని అందరూ తూచ తప్పకుండా పాటించటమే మనం వారికి ఇచ్చే ఘనమైన నివాళి అని ఆ మహానుభావుడు ఆ రోజుల్లో ఉన్న అసమానతలను రూపు మార్చటానికి చేసిన కృషిని ఆదర్శంగా తీసుకొని ఆచరిస్తూ ప్రస్తుతం సమాజంలో ఉన్న అసమానతలను రూపుమార్చటానికి కృషిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం(ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్.వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం(ఐఎన్టియూసి) కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.పీతాంబరరావు, సిఎంఓఏఐ కార్పొరేట్ ప్రెసిడెంట్ ఎస్.వెంకటాచారి, సింగరేణి బిసి చీఫ్ లైజన్ ఆఫీసర్ పి.హరి శంకర్, కార్పొరేట్ బిసి అండ్ ఓబిసి లైజన్ ఆఫీసర్ మురళి, కార్పొరేట్ ఎస్సి లైసన్ ఆఫీసర్ డాక్టర్ కే.మాలతి, కార్పొరేట్ ఎస్టి లైసన్ ఆఫీసర్ కే.హాతిరమ్, కార్పొరేట్ బిసి ఓబిసి వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, ఎస్సి ఎస్టి ఉద్యోగస్తుల సంక్షేమ సంఘ జనరల్ సెక్రెటరీ అంతోటి నాగేశ్వరరావు, ఎస్టి సంక్షేమ సంఘం నాయకులు బి.నాగేశ్వరరావు, బిసి అసోసియేషన్సెంట్రల్ ఆర్గనైజ్ సెక్రటరీ టి.నరేంద్రబాబు, బిసి అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ ఆర్.వేంకటేశ్వర ప్రకాష్, డిజిఎం(పర్సనల్)లు కేసా నారాయణ రావు, బి.శివకేశవ రావు, ముకుంద సత్యనారాయణ, కార్పొరేట్ ఏరియా

జిఎంలు, అధికారులు, బిసి ఓబిసి నాయకులు కార్యకర్తలు, ఉద్యోగులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సెక్యూరిటీ గార్డ్ కుటుంబానికి ఆర్థిక సహాయం

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 11(నేషనలిస్ట్ వాయిస్):**

సింగరేణి కార్పొరేట్ ఎస్ అండ్ పిసి విభాగంలో ప్రైవేటు సెక్యూరిటీ గార్డ్ గా విధులు నిర్వహిస్తున్న వెంకటేశ్వర్లు ఇటీవల మరణించాడు. మృతి చెందిన వెంకటేశ్వర్లు కుటుంబానికి శనివారం ఎస్ అండ్ పిసి డిపార్ట్మెంట్ కార్పొరేట్ ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ జాకీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో రూ.41500 ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఇన్స్పెక్టర్లుడి.నారాయణ రెడ్డి, కె.రాజనర్సు, జమేదారులు, ఏఐటియూసి, ఐఎన్టీయూసీ యూనియన్ల ఫిట్ సెక్రటరీలు, ఎస్ అండ్ పిసి సిబ్బంది, ప్రైవేట్ సెక్యూరిటీ సూపర్ వైజర్లు పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారానికి సింగరేణి సహకారం అవసరం

## కొత్తగూడెం మేయర్ మూడు గణేష్

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 11(నేషనలిస్ట్ వాయిస్):**

కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారానికి సింగరేణి సహాయ సహకారాలు అందించాలని కొత్తగూడెం మేయర్ మూడు గణేష్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం ఆయన సింగరేణి ప్రధాన కార్యాలయంలోని సింగరేణి జిఎం పర్సనల్ వెల్ఫేర్ జీవి.కిరణ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ముందుగా మేయర్ జిఎంని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కార్మిక సంఘమైన ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు రమణమూర్తి, వంగా వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



# వ్యసన బాధితులకు సమగ్ర చికిత్స

## -అందుబాటులో పునరావాస సేవలు -జిల్లా కలెక్టర్ అంకిత్





**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 11(నేషనలిస్ట్ వాయిస్):**

కొత్తగూడెం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన అడిక్షన్ కౌన్సిలింగ్ సెంటర్ను శనివారం జిల్లా కలెక్టర్ అంకిత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు కుటుంబం సమాజంపై తీవ్రమైన ప్రతికూల ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. వ్యసన బాధితులకు సమగ్ర చికిత్స పునరావాస సేవలు అందించేందుకు ఈ కేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.

అనంతరం అదే ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన అడిక్షన్ ట్రీట్మెంట్ ఫెసిలిటీ కేంద్రాన్ని కూడా కలెక్టర్ ప్రారంభించారు. ఈ కేంద్రం ద్వారా మత్తు వ్యసనానికి గురైన వారికి ప్రత్యేక వైద్య చికిత్సలు నిపుణుల పర్యవేక్షణలో పునరావాస సేవలు నిరంతర కౌన్సిలింగ్ అందించబడతాయని వివరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మద్యానికి బానిసై చికిత్స కోసం వచ్చిన రోగితో మాట్లాడి రోజువారీ ఆదాయం మద్యంపై ఖర్చు వంటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆ వ్యక్తి తాను మద్యం మానేందుకు పలు మార్లు ప్రయత్నించినప్పటికీ వణుకుడు ఫిట్స్ వంటి సమస్యలు రావడంతో చికిత్స కోసం ఈ కేంద్రానికి వచ్చానని తెలిపాడు. ఈ తరహా కేసులకు అందిస్తున్న వైద్య సేవలు కౌన్సిలింగ్ విధానాలు చికిత్స ప్రక్రియ గురించి కలెక్టర్ అక్కడి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. బాధితులు పూర్తిగా కోలుకునేలా సమగ్ర చికిత్సతో పాటు నిరంతర కౌన్సిలింగ్ అందించాలని వైద్యులకు సూచించారు.

ఇదే సందర్భంగా "డ్రగ్స్ కంట్రోల్ అండ్ రెగ్యులేటరీ స్ట్రెంగ్తెనింగ్ డే" కార్యక్రమం కింద నిర్వహించిన క్విజ్ వ్యాసరచన వక్తృత్వం చిత్రలేఖనం పోటీలలో ప్రతిభ కనబరిచిన వారికి కలెక్టర్ ప్రశంస పత్రాలు శిల్డులను అంద జేశారు. యువతలో మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన పెంపొందించేందుకు ఈ కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు.

మత్తు వ్యసన నిర్మూలనలో ప్రభుత్వ శాఖలు వైద్య విభాగం స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. కుటుంబ సభ్యులు బాధితులను ప్రోత్సహించి ఈ కేంద్రం సేవలను వినియోగించుకునేలా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యశాఖ అధికారి తుకారాం రాథోడ్, ఆసుపత్రి సూపర్డెంట్ రమేష్, డాక్టర్ రాధిక, డాక్టర్ రాదా మోహన్, ఇతర వైద్యులు సిబ్బంది సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పడాలపల్లి లో మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి

**తూప్రాన్, ఏప్రిల్, 11. నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**

మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీ పడాలపల్లి 11 వ వార్డులో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమం, విగ్రహం ఏర్పాటు చేయుటకు భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం తూప్రాన్ మండల్ అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి కానుకుంట సుదర్శన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ౨=ూూ మెదక్ జిల్లా అధ్యక్షులు మొఖాదం సుధాకర్ గారు, ౨=ూూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొఖాదం నర్సింగరావు గారు, ౨=ూూ గ్రామ కమిటీ అధ్యక్షులు కానుకుంట నాగేశ్వరరావు గారు,వీ=ూ జిల్లా నాయకులు గుర్రం రవి గారు, అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం నాయకులు కళావతి, ఐలయ్య, మాజీ అధ్యక్షులు కే బాబు, చీ రాజు,దీ=ా పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు లంబరాజు, గ్రామ పెద్దలు స్వామి గౌడ్,ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు సామాజిక విప్లవ జ్యోతి అయిన జ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటు త్వరలోనే పూర్తి చేయుటకు ప్రతిజ్ఞ చేయడం జరిగింది. నాయకులు మాట్లాడుతూ చదువు లేకపోతే జ్ఞానం ఉండదని, జ్ఞానం లేకపోతే నైతిక విలువలు ఉండవని, నీతి లేకపోతే అభివృద్ధి ఉండదు, ప్రగతి లేకపోతే సంపద ఉండదని అందువల్ల అందరూ చదువుకొని ప్రయోజకులు కావాలని కోరారు.



# సామాజిక సమానత్వానికి మార్గదర్శి మహాత్మ జ్యోతిరావు పూలే

## జిల్లా కలెక్టర్ అంకిత్

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 11(నేషనలిస్ట్ వాయిస్):**




సామాజిక సమానత్వం విద్యా వ్యాప్తి కోసం జీవితాంతం కృషి చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే దేశానికి మార్గదర్శకుడిగా నిలిచారని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. శనివారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ అంకిత్ మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో సమానత్వం న్యాయం నెలకొల్పడంలో జ్యోతిరావు పూలే చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. మహిళా విద్యకు ప్రాధాన్యతనిస్తూ ముందుగా తన భార్యకు విద్య అందించి మహిళల సాధికారతకు పునాది వేసిన మహనీయుడు పూలే అని ఆయన పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసి వారికి సామాజిక న్యాయం అందించేందుకు కొత్త దారులు చూపిన గొప్ప సంస్కర్తగా ఆయన నిలిచారని తెలిపారు. జాతి వర్ణ వివక్షలను వ్యతిరేకిస్తూ సమాన హక్కుల సమాజాన్ని నిర్మించాలన్న లక్ష్యంతో పనిచేసిన పూలే ఆలోచనలు ఈనాటికీ ఎంతో ప్రాసంగికమని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, బీసీ సంక్షేమ అధికారి విజయలక్ష్మి దినేష్ ఎడి మైన్స్, ఉపేందర్ ఇ.డి ఎస్.సి. కార్పోరేషన్, జి.శ్రీనివాస్ జిల్లా ఆడిట్ అధికారి సుదీర్ కుమార్, పంచాయితీరాజ్ శాఖ, జిల్లా అధికారులు, బిసి సంఘ నాయకులు గుమలాపురం సత్యనారణ, జి.కృష్ణ, ఇంద్రాల మురళి, వారాధి సత్యనారాయణ, బండి రాజుగౌడ్, కార్యాలయ సిబ్బంది తదితరులు కార్యాక్రమంలో పాల్గొన్నారు.

# నారాయణ పూర్ లో జ్యోతిబా పూలె జయంతి వేడుకలు

**చొప్పదండి ఏప్రిల్ 11,నేషనలిస్ట్ వాయిస్**

కరీంనగర్ జిల్లా గంగాధర మండలం నారాయణపూర్ గ్రామపంచాయతీలో మహాత్మ జ్యోతిబా పూలే 199 వ జయంతి వేడుకలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శ్రీమతి దీకొండ బాబ లక్ష్మి మధు, పాలకవర్గ సభ్యుల ఆద్వర్యంలో మహాత్మ జ్యోతి బా పూలె చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గం సబ్యులు చిలుముల రాజయ్య , రామడుగు మాధవి, గుర్రం రమేష్ , జడ లావణ్య, గ్రామస్తులు జడ మహిపాల్ , గ్రామపంచాయతీ సిబ్బంది ఇతరులు పాల్గొన్నారు.




# మహాత్మ జ్యోతిబా పూలే ఆశయాలు... ఆలోచనలను ఆచరించాలి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి ప్రతినిధి, నేషనలిస్ట్ వాయిస్:**

మహాత్మా జ్యోతిబా పూలే ఆశయాలను, ఆలోచనలను మనమందరం ఆచరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడి న తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ మహాత్మ జ్యోతిబా పూలే 200వ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి.వేణు లతో కలిసి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, జ్యోతిబా పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మన దేశం అభివృద్ధి చెందా లంటే మహాత్మ జ్యోతిబా పూలే ఆశయాలు, ఆలోచన లు మనమందరం ఆచరిస్తూ అమలు చేస్తూ దేశ అభివృద్ధి ని సాధించవచ్చని, సమాజం లోని అసమానతలను తొల గించవచ్చని కలెక్టర్ అన్నారు. సామాజిక సమానత్వం సాధ న కోసం జ్యోతి బాపూలే అప్పటి సమాజంలో పోరాటం చేశారని, ఆ స్ఫూర్తి మనమం తా తీసుకోవాలని, సామాజిక అసమానతలు దూరమయ్యేం దుకు మన వంతు కృషి చే యాలని కలెక్టర్ పేర్కొన్నా రు. బాలికల విద్యపై పూలే దంపతులు చిత్తశుద్ధితో పని చేశారని, స్త్రీలు విద్యావం తులు కావాలని ఆకాంక్షించా రని తెలిపారు. అంతకంటే ముందు పెద్దపల్లిలోని మహా త్మా జ్యోతిబా పూలే వెనుకబ డిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థిని లు కూచిపూడి నృత్యం ప్రద ర్శన చేసి అలరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి శాఖ అధికారి రంగా రెడ్డి, కలెక్టరేట్ పరిపా లన అధికారి బి. ప్రకాష్ ప్రకాశ్, వివిధ బీసీ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధు లు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల దాహార్తిని తీర్చలేకపోతున్నా చలివేంద్రాలు

**నేషనలిస్ట్ వాయిస్ ఘట్కేసర్ ఏప్రిల్11**

మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ అంబేద్కర్ కూడలి వద్ద ఎదులాబాద్ బస్టాండ్ మరియు ఆటో స్టాండ్ సమీపంలో చలివేంద్రాలు ఉన్న ప్రజల దాహార్తిని తీర్చలేకపోతున్నాయి స్థానిక బి ఆర్ ఎస్ నాయకుడు అక్షయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంగు ఆర్భాటలతో చలివేంద్రాలు ప్రారంభించారు ఈ చలివేంద్రంలో మంచినీళ్లు లేకపోవడం ప్రజలకు ఇబ్బందిగా మారింది ఫోటోలకి పరిమితమైన ఈ చలివేంద్రాలు ప్రజల దాహార్తి తీర్చలేక పోతున్నాయని స్థానిక ప్రజలు అనుకుంటున్నారు ఇప్పటికైనా త్రాగడానికి కుండలో మంచినీళ్లు ఏర్పాటు చేయాలని లేకపోతే చలివేంద్రాన్ని తీసివేయాలని ప్రజలు కోరుకుంటున్నారు..




# గిరిజన ప్రాంతాల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించడం గర్వకారణం-జిల్లా కలెక్టర్ అంకిత్

## -సమన్వయంతోనే జిల్లాకు రాష్ట్రస్థాయి అవార్డులు వైద్య శాఖకు కలెక్టర్ అభినందనలు





**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 11(నేషనలిస్ట్ వాయిస్):**

గిరిజన ప్రాంతాల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించడం గర్వకారణం అని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో చేపట్టిన 99 రోజుల కార్యాచరణ కార్యక్రమాల్లో ఒక భాగంగా జిల్లా వైద్య విధానం పరిషత్ ఆసుపత్రుల సిబ్బందికి ప్రశంస పత్రాల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని శనివారం పాల్వంచ పెద్దమ్మ గుడి సమీపంలోని ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా హాజరై వైద్య సిబ్బందికి ప్రశంస పత్రాలు అందజేసి వారి సేవలను ప్రశంసించారు. గిరిజన ప్రాంతంగా ఉన్న జిల్లాలో నాణ్యమైన వైద్య సేవలను అందించడం ఎంతో సవాలుతో కూడుకున్నదైనా జిల్లా వైద్య సిబ్బంది అంకితభావంతో పనిచేసి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందడం అభినందనీయమని తెలిపారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతాలు ఎక్కువగా ఉన్న ఈ జిల్లాలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడం ద్వారా ప్రజల ఆరోగ్య స్థితిని మెరుగుపరచడంలో వైద్య శాఖ కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు.

గతంలో మారుమూల గ్రామాలకు సరైన రహదారి కమ్యూనికేషన్ సదుపాయాలు లేకపోవడం వల్ల వైద్య సేవలను సమర్థవంతంగా అందించడంలో అనేక సమస్యలు ఎదురయ్యాయని గుర్తుచేశారు. అయితే ప్రస్తుతం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం విస్తృతంగా అందుబాటులోకి రావడంతో చర్ల గుండాల వంటి దూర ప్రాంతాల్లో కూడా అత్యాధునిక వైద్య సేవలను అందించడం సాధ్యమైందని తెలిపారు. టెలీమెడిసిన్ డిజిటల్ కనెక్టివిటీ మొబైల్ వైద్య సేవల ద్వారా ప్రజలకు సమయానికి చికిత్స అందించడం సాధ్యమవుతోందని చెప్పారు.

ఈ విజయానికి ఆశా కార్యకర్తల నుండి ఏఎన్ఎంలు స్టాఫ్ నర్సులు వైద్యులు జిల్లా స్థాయి అధికారులు వరకు అందరి సమన్వయం ముఖ్య కారణమని కలెక్టర్ అన్నారు. ప్రతి ఒక్కరు తమ తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించడం వల్లనే జిల్లాకు రాష్ట్ర స్థాయిలో అత్యున్నత అవార్డులు లభించాయని తెలిపారు. ఇది జిల్లాకు గర్వకారణమని అన్నారు.

జిల్లా వైద్య శాఖ ఇదే ఉత్సాహంతో ముందుకు సాగి రాబోయే రోజుల్లో రాష్ట్ర స్థాయితో పాటు దేశ స్థాయిలో కూడా అగ్రస్థానంలో నిలిచేలా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. వైద్య సేవల నాణ్యతను మరింత మెరుగుపరచడంతో పాటు ప్రతి పల్లె ప్రతి గిరిజన ప్రాంతానికి ఆరోగ్య సేవలు చేరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

ప్రస్తుత సంవత్సరంలో సాధించిన విజయాలను కొనసాగిస్తూ వచ్చే సంవత్సరం కూడా మరిన్ని ప్రతిష్టాత్మక అవార్డులు జిల్లాకు తీసుకురావాలని వైద్య సిబ్బందిని ప్రోత్సహించారు. సేవా భావంతో పనిచేసే వైద్య సిబ్బంది వల్లే ప్రజల నమ్మకం పెరుగుతుందని ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడం అత్యంత ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ రవిబాబు, తాసిల్దార్ దారా ప్రసాద్, ఆసుపత్రుల సూపరింటెంట్లు, వైద్యులు, నర్సులు, సిబ్బంది సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిజన్ కార్మికులను వెంటనే విడుదల చేయాలి

## అన్యాయంగా అరెస్టు చేయడం అప్రజాస్వామికం

## అక్రమ అరెస్టులను ఖండించిన భద్రాద్రి కొత్తగూడెం సీఐటీయూ జిల్లా కమిటీ






**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 11(నేషనలిస్ట్ వాయిస్):**

రాష్ట్రవ్యాప్తంగా ఆర్టిజన్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం శనివారం చలో కేటీపీఎస్ కార్యక్రమాన్ని విజయ వంతం చేయడానికి కదిలిన ఆర్టిజన్ కార్మి కులను అక్రమంగా అన్యాయంగా అరెస్టు చేయడం ప్రజాస్వామికమని అరెస్టు చేసిన కార్మికులందరినీ వెంటనే విడుదల చేయాలని సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ అధ్యక్షులు కే బ్రహ్మచారి డిమాండ్ చేశారు. కొత్తగూడెం పాల్వంచ లక్ష్మీదేవిపల్లి చుంచుపల్లి తదితర మండలాలలో అన్యాయంగా అరెస్టు చేసిన కార్మికులను పోలీస్ స్టేషన్ లో నిర్బంధించడం సరైనది కాదని వారన్నారు. అరెస్టు చేసిన వారిని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి భూక్య రమేష్, జిల్లా నాయకులు నందిపాటి రమేష్, లింగయ్య , జలాల్ ఆర్టిజన్ కార్మికులను పరామర్శించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర విద్యుత్ సంస్థలో 20000 మంది ఆర్టిజన్ కార్మికులు పని చేస్తున్నారని వారి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం వెంటనే స్పందించాలన్నారు. గత ప్రభుత్వం పర్మినెంట్ చేయకుండా నిర్లక్ష్యం చేసింది అన్నారు.

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మికులందరి పర్మినెంట్ చేస్తా అని చెప్పి రెండున్నర సంవత్సరాలుగా వస్తున్న ఇంతవరకు పర్మినెంట్ చేయలేదు. ఆర్టిజన్ కార్మికులందరూ వాళ్ళ విద్యార్హతను బట్టి డిప్లమా చేసిన వాళ్లకి సబ్ ఇంజనీరు, డిగ్రీ చేసిన వాళ్ళకి జూనియర్ అసిస్టెంట్ ఐటిఐ చేసిన వాళ్ళకి జూనియర్ లైన్మెన్ గా కన్వర్షన్ చేయాలని కోరారు. ఆర్టిజన్ కార్మికులు చనిపోతే వారి కుటుంబంలో పర్మిట్ ఉద్యోగం ఇవ్వాలని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆర్టిజన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఈ సమ్మె ఉగ్రరూపం దాల్చకముందే రాష్ట్రం మొత్తం చీకటిమయం కాకముందే సమస్య పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

# తూప్రాన్‌లో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

## -జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహణ

## -పూలే ఆశయాలు స్ఫూర్తిదాయకం: నేతలు

**తూప్రాన్, ఏప్రిల్ 11. నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**



సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర సెక్రెటరీ, కేశవ అసోసియేషన్ అధ్యక్షుడు శివ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై పూలే సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని పాత మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన పూలే విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో నాయకులు మాట్లాడుతూ సమానత్వం, విద్యా హక్కులు, సామాజిక న్యాయం కోసం పూలే చేసిన పోరాటం తరతరాలకు ఆదర్శమని కొనియాడారు. ముఖ్యంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల అభివృద్ధికి ఆయన చేసిన కృషి అపారమని పేర్కొన్నారు. రాష్ట్ర సెక్రెటరీ శివ గౌడ్ మాట్లాడుతూ పూలే చూపించిన మార్గంలో నడుస్తూ సమాజంలో సమాన అవకాశాలు కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. విద్య ద్వారానే సామాజిక మార్పు సాధ్యమని, పూలే ఆశయాలను యువత ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ శివ గౌడ్, మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు చిన్నలింగ్ మల్లికార్జున్ గౌడ్, జిల్లా జనరల్ సెక్రెటరీ హిమాపురం వెంకటేష్ గౌడ్, మనరాబాద్ మండల అధ్యక్షుడు లాలేష్ గౌడ్, తూప్రాన్ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు గజ్జల కృష్ణ, పర్సా సాయికుమార్, శ్రీకాంత్, బాయికాడ ముత్యాలు, గౌటి బాలేష్, స్వర్గాల నాగులు, ఎం. రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. చివరగా, పూలే ఆశయాలను పాటిస్తూ సమాన సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా కొనసాగి, స్థానిక నాయకులు, కార్యకర్తల పాల్గొనికతో విజయవంతమైంది.

# జిఎం కార్యాలయంలో మహాత్మ జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలు





## ఆర్ జి 1 ఏరియా ఇంచార్జి జి.యం కె. చంద్రశేఖర్

**నేషనలిస్ట్ వాయిస్, గోదావరిఖని :**

మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకల సందర్భంగా ఆర్జీ.1 ఏరియా జియం కార్యలయ సమావేశాహాలు నందు మహాత్మ జ్యోతిబా పూలే 199 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించటం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్జీ.1 ఏరియా ఇంచార్జి జి.యం కె. చంద్రశేఖర్ హాజరై కేక్ కట్ చేసి, మహాత్మ జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు మరియు పుష్పాలు వేసి నివాళులు అర్పించారు. ఆలాగే బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ అద్వర్యంలో ఆర్జీ.1 ఏరియాలోని అన్ని జిడికె,1&3 2&2m, 11 ఇంక్లైన్ గనులు ఓసి-5 మరియు అన్ని డిపార్ట్ మెంట్ లలో మహాత్మా జ్యోతీబా పూలె జయంతిని వేడుకలు ఘనంగా నిర్వహించడము జరిగినది. ఈ సందర్భంగా ముఖ్య అతిథి కె. చంద్రశేఖర్ గారు మాట్లాడుతూ సామాజిక తత్వవేత్త, ఉద్యమ కారుడు, సంఘసేవకుడటైన జ్యోతీబా పూలే గోవిందరావ్ పూలే మహారాష్ట్ర లోని సతారా జిల్లాలోని మాలి కులానికి చెందిన కుటుంబంలో 1827 ఏప్రిల్ 11న జన్మించాడని. వెనుకబడిన బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికై పూలే చేసిన కృషిని స్పూర్తిగా తీసుకుని వారి ఆశయాల సాధనకై బీసీ సోదరులు ఐఖ్యంగా ఉండాలని తెలిపారు. జ్యోతీబా పూలే చేసిన సామాజిక సేవకు గుర్తుగా ప్రజలు ఈయనను 'మహాత్మా' అని పిలుచుకుంటారని అప్పట్లో అణగారిన వర్గాలకు, మహిళలకు చదువు అందేది కాదు. విద్య ద్వారానే సామాజిక మార్పు సాధ్యమని ఆయన నమ్మారు. 1848లో పుణేలో బాలికల కోసం భారతదేశంలోనే మొదటి పాఠశాలను ప్రారంభించారు. తన భార్య సావిత్రీబాయిని చదివించి, ఆమెను దేశంలోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దారు. జ్యోతిభా పూలే కేవలం మాటలకే పరిమితం కాకుండా, సమాజంలో అంటరానితనం తొలగించడానికి తన ఇంట్లోని మంచి నీళ్ల ట్యాంకును కూడా అందరికీ అందుబాటులోకి తెచ్చారని మరియు బాబాసాహెబ్ అంబేద్కర్ వంటి మహనీయులకు జ్యోతిభా పూలే ఒక గొప్ప ప్రేరణ. తను 1890, నవంబర్ 28న ఆయన మరణించినా, ఆయన ఆశయాలు నేటికీ ఎంతో మందికి మార్గదర్శకంగా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ.1 ఏరియా ఇంచార్జి జి.యం కె. చంద్రశేఖర్, విశిష్ట అతిథిగా ఆర్జీ రీజియన్ క్వాలిటి జియం సుజోయ్ మజుందర్, బిసి లైజన్ అధికారి పెరుమాళ్ళ శ్రీనివాస్, ఎఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, బిసి ఒ ఓబిసి సెక్రటరి బత్తుల పోషం, ఏజంట్ చిలుక శ్రీనివాస్, ఏరియా ఇంజనీర్ రామ మోహనరావు, ఓసి.5 ప్రాజెక్ట్ ఆఫీసర్ రమేష్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు దేవులపల్లి రాజేందర్, పెంచాలా తిరుపతి, దీటి చంద్రమౌళి, అధికారుల సంఘం ప్రతినిధి కోలా మల్లేష్, డివై.పియం నాగుల వేణు, జియం ఆఫీస్ ఎఐటియుసి ప్రతినిధి ఇజ్జగిరి రాజు, సీనియర్ పిఓ శ్రావణ్ కుమార్, పిఓఏ పూట్ల దేవాచారి మరియు ఇతర అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# పెగడపల్లిలో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు

**పెగడపల్లి (ధర్మపురి) : నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 11 :**

జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే 199 జయంతి వేడుకలను పెగడపల్లి మండల బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి, ఆయన చేసిన సేవలను కొనియాడి, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ... రాబోయే మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకల వరకు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ సహకారంతో విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు నీరటి రాజ్ కుమార్, గౌరవ అధ్యక్షులు బండారి బీరయ్య, సలహాదారులు నెల్లి మల్లేశం, చిన్నం తిరుపతి, ముల్క రాజేశం, కోశాధికారి గంగుల కొమురెల్లి, బీసీ నాయకులు ఉప్పు రవి, ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు మోకెనపల్లి గోపాల్, ఇస్లావత్ రమేష్ నాయక్, మాజీ సర్పంచ్ ఇస్లావత్ రవి నాయక్, నాయకులు మ్యాక సుధాకర్ రెడ్డి, కడారి తిరుపతి, చాట్ల విజయభాస్కర్, తోట మల్లేశం, పూసాల తిరుపతి, నీరటి రాజేందర్, పుల్కం జలపతి, చెట్ల కిషన్, లింగంపల్లి పెద్ద సత్యం, మహేష్, చిరంజీవి నాయక్, నాగరాజు, వంశీధర్ రావు, ఎల్లయ్య, కొత్తూరు బాబు, బొమ్మన పురుషోత్తం, మోదంపల్లి అంజి, బొమ్మన శంకర్, బీసీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# మరణించినా...ఒకరికి చూపునిచ్చాడు..!

- రోడ్డు ప్రమాదంలో బల్దియా నైట్ వాచ్మెన్ మృతి
- చిన్నప్పుడే ఒక కంటి చూపును కోల్పోయిన వైనం
- ఉన్న ఒక్క కన్నును సైతం మరొకరికి వెలుగులు పంచడానికి దానం
- కుటుంబాన్ని అభినందించిన సదాశయ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు
- నివాళులర్పించిన అధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులు

**కమాన్ పూర్ నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 11.**

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో వాచ్మెన్ గా పని చేస్తున్న ఇందారపు రాయపోషం(60), గోదావరిఖని లోని కాకతీయ నగర్ లో నివాసం ఉంటున్నాడు. ఇతనికి భార్య సమ్మక్క, కొడుకులు, కోడళ్ళు ప్రశాంత్ - పద్మ, కుమారస్వామి - జ్యోతి, కూతురు, అల్లుడు సత్యవతి - శ్రీనివాస్ తోపాటు మనమండ్లు , మనమరాళ్ళు ఉన్నారు. ఈనెల 10న నైట్ డ్యూటీ కోసం ఆఫీస్ కు వచ్చిన రాయపోషం, తోటి ఉద్యోగితో కలిసి బస్టాండ్ సమీపంలో టీ తాగడం కోసం అతని బైక్ పై వెళ్తుండగా, మున్సిపల్ టీ జంక్షన్ లో కారు ఢీ కొనడంతో రాయపోషం తలకు బలమైన గాయాలయ్యాయి. చికిత్స పొందుతూ జీజీహెచ్ ఆస్పత్రిలో మృతి చెందాడు.

**విషయంలోనూ.. మానవత్వం...**

రాయపోషంకు చిన్నప్పుడే ఒక కంటి చూపును పూర్తిగా పోయింది. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో వాచ్మెన్ గా పని చేస్తున్న రాయమల్లు, విధినిర్వహణలో ఉత్తమ సేవలు అందిస్తూ ఆదర్శంగా నిలిచాడు. రాయపోషం అకాలమరణంతో కుటుంబ సభ్యులను విషాదంలోకి నెట్టింది. దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులు రాయపోషంకు ఉన్న ఒక్క కన్నును కూడా సదాశయ ఫౌండేషన్ ప్రచార కార్యదర్శి కే ఎస్ వాసు సూచన మేరకు శనివారం దానం చేయడానికి అంగీకారం తెలిపారు. ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో సేకరించిన కార్నియాలను హైదరాబాద్ కు తరలించారు.

**నివాళులర్పించిన అధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులు...**

రాయపోషం పార్థీవ దేహాన్ని బల్దియా డిప్యూటీ కమిషనర్ వెంకటస్వామి, సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్ తోపాటు కార్మిక సంఘాల ప్రతినిధులు మురళీధర్ రావు, వై.యాకయ్య, గౌస్, వేల్పుల రాయమల్లు తదితరులు శనివారం సందర్శించి నివాళులర్పించారు. దహన సంస్కారాల కోసం బల్దియా అధికారులు రూ.20 వేలు ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందించారు. అనంతరం వారి స్వగ్రామం తాడిచర్ల కు పార్థీవ దేహాన్ని తరలించి కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు.

**కుటుంబాన్ని అభినందించిన ప్రతినిధులు..**

విషాదంలో కూడా ఒక ఆంధునికి చూపును ప్రసాదించడానికి రాయపోషం ఒక కంటి కార్నియాను దానం చేసిన కుటుంబ సభ్యులను నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతిపెల్లి ఎల్లయ్య, మున్సిపల్ కమిషనర్ అరుణశ్రీ, ఎస్టాబ్లిష్మెంట్ సూపరింటెండెంట్ పబ్బాలా శ్రీనివాస్, సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్, కార్యదర్శి లింగమూర్తి, ప్రతినిధులు సానా రామకృష్ణా రెడ్డి, నూక రమేష్, మారెల్లి రాజిరెడ్డి, లగిశెట్టి చంద్రమౌళి, భీష్మాచారి, కే ఎస్ వాసు, వెల్ది కవిత అనంతరాములు తోపాటు



ఇందారపు రాయపోషం

లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఎల్లప్ప, సారయ్య, రాజేంద్ర కుమార్, ముద్దసాని ప్రమోద్ కుమార్ రెడ్డి, పి.మల్లికార్జున్, కజాంపురం జయప్రద రాజేందర్ తదితరులు అభినందించారు. ఆయన అకాల మరణం పట్ల ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని వ్యక్తం చేశారు.

# శతాధిక గ్రంథకర్త మలయశ్రీకి కన్నీటి వీడ్కోలు

సుప్రసిద్ధ హేతువాద కవి, రచయిత, నాస్తికుడు, భౌతిక వాది ద్వైమాసిక పత్రిక సంపాదకుడు డా. మలయశ్రీకి కవులు కళాకారులు రచయితలు సామాజికోద్యమకారులు శనివారం అశ్రు నయనాల మధ్యన అంతిమ వీడ్కోలు పలికారు. తీవ్రమైన అనారోగ్యం కారణంగా మలయశ్రీ శుక్రవారం కరీంనగర్ లోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందారు. అదే రోజు రాత్రి తన స్వగృహంలో తుదిశ్వాస విడిచారు. మలయశ్రీ అనేక ప్రక్రియల్లో రచనలు చేశారు. ఈయన రాసిన శాంతి పథము పుస్తకం ఇంటర్మీడియట్ పాఠ్యాంశంగా కొన్నాళ్లు కొనసాగింది. ఈ కార్యక్రమంలో కవులు రచయితలు వేణుశ్రీ, సరిపల్లి కృష్ణారెడ్డి, బాలసాని రాజయ్య, కూకట్ల తిరుపతి, మార్వాడి సుదర్శన్, లక్ష్మణబోధి, గంద్ర లక్ష్మణరావు, బూర్ల వెంకటేశ్వర్లు, రంగినేని మోహనరావు, జూకంటి జగన్నాథం, కలవకుంట్ల రామకృష్ణ, సబ్బని లక్ష్మీనారాయణ, గాజోజు నాగభూషణం, బాలసాని కొమురయ్య, గుండు రమణయ్య, ఆడెపు లక్ష్మణ్,గడిపే మల్లేశం, వైరాగ్యం ప్రభాకర్, సమ్మయ్య, బుచ్చయ్య, నాస్తిక సంఘము నాయకులు జీడి సారయ్య, దళిత లేబరేషన్ నాయకులు మార్వాడి సుదర్శన్, విద్యార్థి సంఘము నాయకులు బాలసాని లెనిన్,అభిమానులుకవులు, రచయితలు తదితరులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.




# ఆటో కార్మికులపై ప్రభుత్వ నిర్లక్ష్యం: బీఆర్టీయూ ఆగ్రహం

## సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయకపోతే ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరిక

**నేషనలిస్ట్ వాయిస్;తాండూర్**

ఆటో కార్మికుల సమస్యలను ప్రభుత్వం పూర్తిగా విస్మరిస్తోందని బీఆర్టీయూ మంచిర్యాల్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అభిప్రాష తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తాండూర్ మండల కేంద్రంలోని ఐవి ఫ్లైఓవర్ కింద తాండూర్ మండల్ ఆటో యూనియన్ (రిజి. నం. 330/2022) ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వం అమలు చేసిన రూ.5 లక్షల ప్రమాద బీమా పథకాన్ని ప్రస్తుత ప్రభుత్వం రద్దు చేయడం వల్ల ఆటో కార్మికులు తీవ్ర నష్టపోయారని అన్నారు. అంతేకాకుండా, మహాలక్ష్మి పథకంలో భాగంగా అమలు చేస్తున్న ఉచిత బస్సు సేవల కారణంగా ఆటో డ్రైవర్ల ఆదాయం గణనీయంగా తగ్గి, వారు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.తమకు అందిన సమాచారం ప్రకారం ఇప్పటివరకు సుమారు 120 మంది ఆటో కార్మికులు ప్రాణాలు కోల్పోయినా ప్రభుత్వం స్పందించకపోవడం దురదృష్టకరమని విమర్శించారు. ఉచిత బస్సు పథకం వల్ల 90 శాతం వరకు ఆదాయం పడిపోయిందని, అయితే దీనిని ప్రభుత్వం విజయంగా ప్రచారం చేసుకోవడం విచారకరమన్నారు.రవాణా శాఖ మంత్రి ఒకవైపు ఆర్థిక పరిస్థితులు మెరుగుపడ్డాయని చెబుతుండగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్టీసీ కార్మికులకు జీతాలు ఇవ్వడానికి గౌలిగూడ బస్టాండ్‌ను తాకట్టు పెట్టినట్లు చెప్పడం వంటి విభిన్న వ్యాఖ్యలు ప్రజల్లో సందేహాలు కలిగిస్తున్నాయని ఆయన అన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ విధానాలపై నమ్మకం కోల్పోతున్నామని పేర్కొన్నారు.సింగరేణి, ఆర్టీసీ కార్మికులకు భారీ ప్రమాద బీమా పథకాలు ప్రకటించిన ప్రభుత్వం ఆటో కార్మికులను పట్టించుకోకపోవడం అన్యాయమని,ప్రభుత్వ ఉద్యోగులే ఓటు వేస్తారా ఆటో కార్మికుల ఓట్లు అవసరం లేదా అని ప్రశ్నించారు.ఈ సందర్భంగా ఆటో కార్మికుల తరఫున పలు డిమాండ్లు వెల్లడించారు. మరణించిన ఆటో డ్రైవర్ల కుటుంబాలకు రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, వెంటనే ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే సంవత్సరానికి ప్రకటించిన రూ.12, 000 సహాయాన్ని నెలకు రూ.15, 000గా పెంచాలని, ప్రతి మండల, పట్టణ కేంద్రంలో ఆటో భవనాలు నిర్మించాలని కోరారు.అదేవిధంగా ట్రాఫిక్ చలానా ఫైన్లను తగ్గించాలని, ఫైనాన్స్ సంస్థల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు కఠిన చట్టాలు తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ డిమాండ్లు నెరవేర్చే వరకు ఆటో కార్మికులకు బీఆర్టీయూ అండగా నిలుస్తుందని, అవసరమైతే అన్ని కార్మిక సంఘాలను ఏకం చేసి ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలలోపు సంక్షేమ బోర్డు బిల్లు ప్రవేశపెట్టకపోతే ఆందోళనను ఉద్ధృతం చేస్తామని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆటో కార్మికుల సమస్యలను గుర్తించి, వీలైనంత త్వరగా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు.




# ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**నేషనలిస్ట్ వాయిస్ ఘట్కేసర్ ఏప్రిల్ 11**

మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ సర్కిల్ అంబేద్కర్ చౌరస్తా లో జ్యోతి రావ్ పూలే అడహాక్ కమిటీ కన్వీనర్ బర్ల దేవేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు వాళ్లు మాట్లాడుతూ పూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని ఆర్థిక అసమానతలు తొలగించి విద్యాభివృద్ధికి కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. సామాజిక రుగ్మతలు, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పోరాడిన పూలే సేవలను గుర్తుచేశారు ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మునిసిపల్ మాజీ చైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ వివిధ రాజకీయ పార్టీల నాయకులు,,వివిధ కులసంఘాల నాయకులు,బీసీ,ఎస్సీ ఎస్టీ మైనారిటీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# పటేల్ చెరువు తండాలో శాంతి కానుకలు పంపిణీ....

## సర్పంచ్ శాంతి తులసి రామ్....

**కులకచర్ల, నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి, ఏప్రిల్,11**

పటేల్ చెరువు తండా, గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో వివాహ వేడుకలో భాగంగా శాంతి కానుకలు అందజేశారు. జరుప్ల రమణి బాయ్ బాబ్యనాయక్ గారి కుమార్తె సానిక వివాహ సందర్భంగా గ్రామ సర్పంచ్ శాంతి తులసిరామ్ ప్రత్యేకంగా శాంతి కానుకలను అందించారు. ఈ సందర్భంగా ఒక క్వింటాల్ సోనా బియ్యం, 15 కేజీల నూనె, ఫిల్టర్ వాటర్ కూల్ డబ్బాలను వధువు కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోపాల్, వార్డ్ సభ్యులు, జీపీ సిబ్బంది దశరత్, రాము, వెంకట్, డీలర్ సురేందర్ తదితరులు పాల్గొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు గ్రామంలో పేద కుటుంబాలకు ఉపశమనాన్ని కలిగిస్తాయని గ్రామ పెద్దలు తెలిపారు.



# వైద్యుల నిర్లక్ష్యంతో మహిళ మృతి

**వికారాబాద్, నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి, ఏప్రిల్,11**



వికారా బాద్ పట్టణంలోని బెనెట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మహిళ మృతి చెందడం కలకలం రేపింది. దారుర్ మండలం కేరెల్లి గ్రామానికి చెందిన లత గర్భసంచి ఆపరేషన్ కోసం ఆసుపత్రికి వచ్చారు. ఆపరేషన్ అనంతరం ఆమె ఆరోగ్యం విషమించి మృతి చెందినట్లు సమాచారం. అయితే వైద్యుల నిర్లక్ష్యమే మృతికి కారణమని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై ఆసుపత్రి వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మృతురాలి కుటుంబ సభ్యులు ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.

## మద్యం మత్తులో ఆసుపత్రిలో హంగామా అంబులెన్స్ అద్దం ధ్వంసం, సిబ్బందిపై దాడి....

**కులకచర్ల, నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి, ఏప్రిల్,11,**

కుల్కచర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో ఈరోజు సాయంత్రం నలుగురు యువకులు మద్యం మత్తులోకి వచ్చి హంగామా సృష్టించారు. ఆసుపత్రి ప్రాంగణంలోకి చొరబడి అల్లరి చేస్తూ అంబులెన్స్ అద్దాన్ని పగలగొట్టారు. విధుల్లో ఉన్న సిబ్బందిపై దాడి చేసి, అసభ్య పదజాలంతో దూషించినట్లు సమాచారం. ఈ ఘటనతో ఆసుపత్రిలో భయాందోళన వాతావరణం నెలకొంది. వెంటనే స్పందించిన సిబ్బంది పోలీసులకు సమాచారం అందించగా, ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై సంబంధిత యువకులపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు. ఆసుపత్రి ఆస్తులను ధ్వంసం చేయడం, సిబ్బందిపై దాడి చేయడం వంటి చర్యలను తీవ్రంగా పరిగణిస్తున్నట్లు వెల్లడించారు.

# ప్రజాసేవలో లావణ్యకు మరో మైలురాయి..!!

రామగిరి నంబమ్మ కన్నం బొందయ్య జ్ఞాపకార్థంగా చలివేంద్రం ఏర్పాటు.

మండుటెండల్లో ప్రయాణికులకు చలివేంద్రం -- సేవా తపనకు నిలువెత్తు నిదర్శనం

గత ఐదు సంవత్సరాలుగా ఈ సేవా కార్యక్రమం.

**కమాన్ పూర్ నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 11.**

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని ముస్త్యాల గ్రామంలో మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య మరోసారి తన సేవాభావాన్ని చాటుకున్నారు. మండుటెండల్లో ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, గోదావరిఖని--మంథని ప్రధాన రహదారిపై గత ఐదు సంవత్సరాలుగా, చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ఆదర్శంగా నిలిచారు. ప్రయాణికులకు ఈసారి కూడా చలివేంద్రం ఏర్పాటు చేయడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంథని--కాళేశ్వరం మార్గంలో రోజూ వందలాది మంది ప్రయాణించే ఈ రహదారిపై తాగునీటి సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గుర్తించిన లావణ్య, వెంటనే స్పందించి చలివేంద్రం ఏర్పాటు చేయడంతో ప్రయాణికులు, గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. జ్ఞాపకార్థంగా సేవా కార్యక్రమంరామగిరి నంబమ్మ, కన్నం బొందయ్యల జ్ఞాపకార్థంగా ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం విశేషం. ఈ సేవా కార్యక్రమం ద్వారా వారికి ఘన నివాళి అర్పించినట్టయింది. సేవలో ముందుండే నాయకత్వం ప్రజల సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కారం చూపడంలో లావణ్య ఎప్పుడూ ముందుంటారని గ్రామస్థులు ప్రశంసిస్తున్నారు. ఎండల తీవ్రత మధ్య దాహార్తిని తీర్చేందుకు చేసిన ఈ ప్రయత్నం, ఆమె ప్రజాసేవ పట్ల ఉన్న నిబద్ధతను మరోసారి స్పష్టం చేసింది. ప్రశంసల వర్షం, ఈ కార్యక్రమాన్ని స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు అభినందిస్తూ, లావణ్య సేవా తపనకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజల కోసం ఎప్పుడూ ముందుండే నాయకురాలిగా ఆమెకు మరింత పేరు ప్రతిష్ఠలు రావాలని ఆకాంక్షించారు.




# భారత సామాజిక ప్రజాస్వామ్యానికి మూలపురుషుడు -మహాత్మా జ్యోతిరావు పూలే

## (ఏప్రిల్ 11 పూలే 199 వ జయంతి)

**కుల సమాజపు నీడలో జన్మించిన ప్రశ్న**

భారతదేశ చరిత్రను మనం ఎక్కువగా రాజ్యాలు, యుద్ధాలు, పాలకుల విజయాలతో గుర్తుపెట్టుకుంటాం. కానీ కోట్లాది ప్రజల జీవితాలను నిజంగా మార్చిన ఆలోచనల చరిత్ర మాత్రం తరచూ అంచులకు నెట్టివేయబడింది. ఆ అంచుల్లో నిలబడి, భారత సమాజపు మూలాలను కదిలించిన మహానుభావుడు మహాత్మా జ్యోతిరావు పూలే. ఆయన ఒక సంఘ సంస్కర్త మాత్రమే కాదు; భారత సమాజాన్ని తిరిగి నిర్మించాలనే ధైర్యమైన కలను కన్న తొలి ఆధునిక తత్త్వవేత్త.

1827 ఏప్రిల్ 11న పూణేలో జన్మించిన పూలే, చిన్ననాటి నుంచే కులవ్యవస్థ యొక్క కఠినత్వాన్ని ప్రత్యక్షంగా అనుభవించాడు. పూలు అమ్మే కుటుంబంలో పుట్టిన కారణంగా సమాజంలో తక్కువగా చూడబడిన అనుభవమే ఆయనలో ప్రశ్నించే మనసును పెంచింది. ఎందుకు శ్రమ చేసే వాడు అవమానానికి గురవ్వాలి? ఎందుకు పుట్టుకే మనిషి విలువను నిర్ణయించాలి? ఈ ప్రశ్నలే ఆయన జీవితాన్ని ఒక నిరంతర బౌద్ధిక పోరాటంగా మార్చాయి.

**అవమానంలోంచి అవగాహనకు**

1848లో ఒక బ్రాహ్మణ స్నేహితుడి వివాహానికి వెళ్లిన పూలేను "నీ కులానికి ఇక్కడ చోటు లేదు" అంటూ అవమానించారు. ఇది వ్యక్తిగత సంఘటనలా కనిపించినా, పూలే దానిని సమాజ నిర్మాణంలోని లోపంగా చూశాడు. ఆ రోజు ఆయనకు ఒక విషయం స్పష్టమైంది -- ఈ దేశంలో అవమానం వ్యక్తులకు కాదు, ఒక వర్గానికే. ఆ వర్గం విముక్తి పొందాలంటే వ్యవస్థనే ప్రశ్నించాలి.

అప్పటివరకు మౌనంగా భరించిన అన్యాయాన్ని ఇక భరించకూడదని ఆయన నిర్ణయించాడు. మతం, కులం, సంప్రదాయం పేరుతో నడిచే దోపిడీని తర్కంతో, విద్యతో ఎదుర్కోవాలన్న సంకల్పం ఆయనలో పుట్టింది. అక్కడినుంచే పూలే జీవితం వ్యక్తిగతంగా కాకుండా సామాజికంగా మారింది.

**హక్కుల తత్త్వం -- ఆలోచనలకు మేధోబలం**

పూలే ఆలోచనలకు తాత్త్విక బలం అందించిన ముఖ్యమైన గ్రంథం =అస్త్రష్ట్రం శీట మీఖఅ. దీనిని రచించిన ఆలోచకుడు థామస్ పెయిన్. ఈ గ్రంథం పూలేకు ఒక మౌలిక సత్యాన్ని బోధించింది -- హక్కులు దేవుడు ఇచ్చేవి కావు, అవి మనిషి సహజ స్వభావం. ఈ భావన భారత సమాజానికి అప్పట్లో పూర్తిగా విప్లవాత్మకమైనది.

ఈ ఆలోచన ఆధారంగా పూలే పురాణాలను, వర్ణవ్యవస్థను, మతాచారాలను విమర్శించాడు. దేవుడు ఉంటే, మనుషుల మధ్య ఇంతటి అసమానత ఎందుకు అనే ప్రశ్నను ఆయన బహిరంగంగా అడిగాడు. ఈ ప్రశ్నలే ఆయనను హేతువాదిగా నిలబెట్టాయి.

**స్త్రీ విద్య -- సమాజ మార్పుకు మూలాధారం**

భారత సమాజంలో మహిళ చదువుకోవడం పాపంగా భావించిన కాలంలో, పూలే బాలికల కోసం పాఠశాల ప్రారంభించాడు. 1848లో పూణేలో స్థాపించిన ఆ పాఠశాల ఒక విద్యాసంస్థ మాత్రమే కాదు; అది ఒక సామాజిక విప్లవం. ఈ కార్యంలో ఆయనకు అండగా నిలిచింది ఆయన భార్య సావిత్రిబాయి పూలే.

సావిత్రిబాయి బడి వెళ్లే మార్గంలో ఎదుర్కొన్న అవమానాలు భారత చరిత్రలో చెప్పుకోదగినవి. రాళ్లు, మురికి, తిట్లు -- ఇవన్నీ ఆమెను ఆపలేకపోయాయి. పూలే దంపతులు నమ్మిన విషయం ఒకటే -- స్త్రీ చదువుకుంటే కుటుంబం మారుతుంది, కుటుంబం మారితే సమాజం మారుతుంది. ఈ ఆలోచన ఈనాటికీ ఆధునికంగానే ఉంటుంది.

**ఆచారాలపై తిరుగుబాటు**

పూలే విద్యకే పరిమితం కాలేదు. సమాజంలో మహిళలపై జరుగుతున్న అన్యాయాలన్నింటినీ ఆయన ప్రశ్నించాడు. బాల్యవివాహాలు, విధవలపై ఆంక్షలు, సతీ సహగమనం వంటి ఆచారాలను ఆయన మానవత్వానికి విరుద్ధమని ప్రకటించాడు. విధవలకు పునర్వివాహ అవకాశం ఉండాలన్న ఆలోచనను బహిరంగంగా చెప్పడం అప్పటి సమాజంలో అచంచల ధైర్యానికి నిదర్శనం.

ఈ ప్రశ్నల వల్ల పూలే తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నారు. అయినా ఆయన వెనుకడుగు వేయలేదు. సమాజం మారాలంటే విమర్శలు సహజమని ఆయన నమ్మాడు.

**సత్యశోధక్ సమాజం -- ప్రత్యామ్నాయ సంస్కృతి**

1873లో పూలే స్థాపించిన సత్యశోధక్ సమాజం ఒక సంస్థ కాదు; అది ఒక ప్రత్యామ్నాయ జీవన విధానం. ఈ సమాజం మతం పేరుతో నడిచే బ్రాహ్మణ ఆధిపత్యానికి ప్రత్యామ్నాయాన్ని చూపించింది. దేవుడికి మధ్యవర్తి అవసరం లేదని, మనిషి మనిషికి సమానమని ఈ సమాజం ప్రకటించింది.

వివాహాలు, నామకరణాలు, అంత్యక్రియలు -- అన్నీ సులభంగా, సమానత్వంతో జరగాలన్న సందేశాన్ని సత్యశోధక్ సమాజం ప్రజల్లోకి తీసుకెళ్లింది. ఈ ప్రయత్నాలకు చట్టబద్ధమైన గుర్తింపు రావడం 1880లో ముంబై హైకోర్టు తీర్పుతో సాధ్యమైంది. బ్రాహ్మణ పురోహితులు లేకుండా జరిగిన వివాహాలు చట్టబద్ధమేనని న్యాయస్థానం ప్రకటించడం, పూలే ఆలోచనలకు లభించిన గొప్ప విజయం.

**'గులాంగిరీ' -- బానిసత్వ చరిత్రపై బహిరంగ విచారణ**

పూలే రచించిన గులాంగిరీ గ్రంథం భారత సమాజాన్ని అద్దంలో నిలబెట్టింది. వర్ణవ్యవస్థ ఎలా పుట్టింది, పురాణాలు ఎలా అధికార సాధనాలయ్యాయి, ఆర్యుల వలస సిద్ధాంతం ఎలా న్యాయబద్ధత పొందిందో పూలే తర్కబద్ధంగా విశ్లేషించాడు. ఈ గ్రంథం చదివినవారికి ఒక విషయం స్పష్టమవుతుంది -- బానిసత్వం దేవుడి శాపం కాదు, మానవ కుట్ర.

ఈ పుస్తకం అప్పటి మేధావి వర్గాన్ని కలవరపెట్టింది. కానీ అణగారిన వర్గాలకు అది ఒక మేల్కొలుపు పిలుపు అయింది.

**విద్యపై పూలే దృష్టి -- హంటర్ కమిషన్ వాంగ్మూలం**

1882లో హంటర్ కమిషన్ ఎదుట పూలే ఇచ్చిన వాంగ్మూలం ఈనాటికీ ప్రాసంగికమే. విద్య ప్రభుత్వ బాధ్యత కావాలని, ప్రాథమిక విద్య అందరికీ అందుబాటులో ఉండాలని ఆయన స్పష్టంగా చెప్పారు. అగ్రవర్గాల చేతుల్లో విద్య పెట్టి సమానత్వం వస్తుందని అనుకోవడం మోసమని ఆయన హెచ్చరించారు. ఈ ఆలోచనలే తరువాతి కాలంలో ప్రభుత్వ విద్యా విధానాలకు పునాది అయ్యాయి.

**చరిత్ర పునరుద్ధరణ -- శివాజీ జయంతి**

1880లో తొలిసారిగా ఛత్రపతి శివాజీ జయంతిని



ప్రజా పండుగగా నిర్వహించినవాడు పూలే. అప్పటివరకు శివాజీ చరిత్ర బ్రాహ్మణీయ కోణంలోనే చెప్పబడింది. పూలే శివాజీని బహుజన స్వాభిమాన ప్రతీకగా నిలిపాడు. ఇది చరిత్రను ప్రజల వైపు మళ్లించిన ఒక కీలక ఘట్టం.

**పూలే -- అంబేద్కర్ ఆలోచనలకు మూలం**

పూలే ఆలోచనల ప్రభావం తరువాతి తరాలపై అపారమైనది. ముఖ్యంగా డా. బి.ఆర్. అంబేద్కర్ పై పూలే ప్రభావం స్పష్టంగా కనిపిస్తుంది. డా.అంబేద్కర్ తన గ్రంథం ఔష్ట్రశీ ఔవతీవ్ ష్ట్రవ వాష్ట్రబఎతీఘం? ను పూలే స్మృతికి అంకితం చేశారు. సామాజిక ప్రజాస్వామ్యం లేకుండా రాజకీయ ప్రజాస్వామ్యం వ్యర్థమనే డా.అంబేద్కర్ భావనకు మూలం పూలేనే.

**మహాత్మా -- ప్రజలే ఇచ్చిన బిరుదు**

1888లో బొంబాయిలో ప్రజలే పూలేకు "మహాత్మా" బిరుదు ఇచ్చారు. అది రాజులిచ్చిన గౌరవం కాదు; అణగారిన ప్రజల గుండెల్లోంచి వచ్చిన పిలుపు. అధికారానికి దూరంగా, ప్రజల పక్షానే నిలిచిన వ్యక్తికి లభించిన సహజ గౌరవం అది.

**ఈనాటికీ పూలే అవసరం ఎందుకు?**

మతం, కులం పేరుతో సమాజాన్ని మళ్లీ చీల్చే ప్రయత్నాలు జరుగుతున్న ఈ కాలంలో పూలే హేతువాదం మరింత అవసరం. పూలే మనకు పూజించడానికి విగ్రహం ఇవ్వలేదు; ఆలోచించడానికి ఆయుధం ఇచ్చాడు. పూలేను చదవడం అంటే చరిత్రను కాదు, వర్తమానాన్ని మార్చే ధైర్యాన్ని పొందడం

అన్ని వర్గాలకు విద్యా కోసం,మానుధర్మ శస్త్రమీదా పోరాటం చేసిన బహుజన నాయలు

మీ మంచనపల్లి శ్రీనివాస్ జాతీయ అంబేద్కర్ అవార్డ్

జై పూలే – జై భీమ్ – జై భారత్

# ఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ లో స్వచ్ఛత కార్యక్రమం.






**నేషనలిస్ట్ వాయిస్, గోదావరిఖని :**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ లో స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, పోలీస్ అధికారులు, సిబ్బంది సమిష్టిగా పాల్గొని స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది స్వయంగా శ్రమదానం చేస్తూ స్టేషన్ లోపల మరియు వెలుపల ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించారు. అలాగే స్టేషన్ ఆవరణలో అస్తవ్యస్తంగా పెరిగిన పిచ్చి మొక్కలు, ముళ్ల పొదలను తొలగించి ప్రాంగణాన్ని శుభ్రపరిచారు. స్టేషన్‌లోని రికార్డులను కూడా క్రమపద్ధతిలో సర్దుతూ దుమ్ము, ధూళి లేకుండా శుభ్రపరిచారు. విధి నిర్వహణలో నిరంతరం బిజీగా ఉండే పోలీస్ అధికారులు, సిబ్బంది సామాజిక బాధ్యతగా భావించి ఈ స్వచ్ఛత కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులు మరియు ప్రజలకు ఆహ్లాదకరమైన, ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. సమస్యలతో స్టేషన్‌కు వచ్చే ప్రజలు పరిశుభ్రమైన వాతావరణాన్ని చూసి మానసిక ప్రశాంతత పొందేలా ఉండాలని, అందుకే ప్రతి ఒక్కరూ బాధ్యతగా స్వచ్ఛత దిశగా అడుగులు వేస్తున్నామని పేర్కొన్నారు. పరిశుభ్రమైన వాతావరణం పని ఒత్తిడిని తగ్గించడమే కాకుండా ప్రజల్లో పోలీసుల పట్ల సానుకూల దృక్పథాన్ని పెంపొందిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు రమేష్, మనోహర్, అనూష, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



# తూప్రాన్‌లో సఫాయి కార్మికుల ఆవేదన

## -ఎండాకాలంలో పనివేళలు సడలించాలని వినతి-టార్గెట్ పూర్తి చేస్తామంటూ హామీ

**తూప్రాన్, ఏప్రిల్ 11: నేషనలిస్ట్ వాయిస్**

మండుతున్న ఎండల నేపథ్యంలో పనివేళలు సడలించాలని తూప్రాన్ మున్సిపల్ సఫాయి కార్మికులు అధికారులను కోరుతున్నారు. పని భారం ఎంత ఉన్నా టార్గెట్‌ను పూర్తి చేస్తామని, అయితే ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఉదయం 4 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విధులు నిర్వహించేందుకు అనుమతించాలని వారు వినతిపత్రం సమర్పించారు. కార్మికుల వివరాల ప్రకారం, ఇటీవల ఎండల కారణంగా ఆరోగ్య సమస్యలు తీవ్రంగా పెరుగుతున్నాయి. నిన్న రావెల్లి ప్రాంతానికి చెందిన కార్మికుడు పద్మారావు విధుల మధ్యలోనే సొమ్మసిల్లి పడిపోగా, మరొక రోజు తూప్రాన్‌కు చెందిన మహిళా కార్మికురాలు బైక్‌పై వెళ్తూ చక్కరతో కిందపడిన ఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ సంఘటనలు కార్మికుల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. ఇక నర్సాపూర్, రామాయంపేట మున్సిపాలిటీల్లో ఎండలను దృష్టిలో ఉంచుకుని ఒక పూట పని విధానం అమలు చేస్తున్నారని కార్మికులు పేర్కొన్నారు. అదే విధానాన్ని తూప్రాన్‌లో కూడా అమలు చేయాలని కోరగా, అధికారులు రెండు పూటల పనిని కొనసాగించాలని సూచించడం తీవ్ర నిరాశకు గురిచేస్తోందని వారు తెలిపారు. శనివారం ఉదయం విధులు ముగించుకుని వెళ్లే సమయంలో మున్సిపల్ అధికారులు కఠిన హెచ్చరికలు జారీ చేశారని, అవసరమైతే తమ స్థానంలో ఇతర లేబర్‌ను తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారని కార్మికులు ఆరోపించారు. ఎండల్లో ఉదయం, సాయంత్రం రెండుపూటలుగా పని చేయాలని ఒత్తిడి తెస్తున్నారని, ఇది తమ ఆరోగ్యానికి ప్రమాదకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాణాలకు ముప్పు ఏర్పడుతున్న ఈ పరిస్థితుల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణం స్పందించి మానవతా దృక్పథంతో నిర్ణయం తీసుకుని తమను ఆదుకోవాలని తూప్రాన్ మున్సిపల్ సఫాయి కార్మికులు విజ్ఞప్తి చేశారు.



# బంజర మార్కెట్ చెక్‌పోస్ట్ వద్ద అక్రమ వసూళ్ల ...!

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి (నేషనలిస్ట్ వాయిస్) ఏప్రిల్ :11**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం మోరంపల్లి బంజర్ గ్రామంలో ఉన్న వ్యవసాయ మార్కెట్ చెక్‌పోస్ట్ వద్ద అక్రమ వసూళ్లు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మార్కెట్ సెస్ పేరుతో సిబ్బంది వాహనదారులు, రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని బాధితులు చెబుతున్నారు. ఈ చెక్‌పోస్ట్ ద్వారా మార్కెట్‌కు ధాన్యం, పత్తి, మిర్చి వంటి వ్యవసాయ ఉత్పత్తులు తరలించే వాహనాల నుండి నిబంధనలకు విరుద్ధంగా నగదు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఈ వసూళ్లు మరింతగా పెరుగుతున్నాయని డ్రైవర్లు, రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రసీదులు ఇవ్వకుండా డబ్బులు తీసుకుంటున్నారని, రసీదు కోరితే సిబ్బంది దురుసుగా ప్రవర్తిస్తున్నారని వాహనదారులు ఆరోపిస్తున్నారు. సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి అక్రమ వసూళ్లపై చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.



# ఘనంగా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు

**ఏప్రిల్ 11 ఏర్గట్ల నేషనలిస్ట్ వాయిస్**

మండలంలోని వివిధ గ్రామాలలో మహాత్మా జ్యోతిరావు పూలె జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు

**ఏర్గట్లలో:** మహనీయుడు మహాత్మ జ్యోతిబా పూలే గారి జయంతి ఉత్సవాలను ఏర్గట్ల గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్త రాజేష్ గారు తమ సందేశాన్ని అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఉపేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ లక్ష్మి, గ్రామపంచాయతీ సిబ్బంది, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

**తాళ్ల రాంపూర్‌లో:** తాళ్ల రాంపూర్ గ్రామంలో పూలె జయంతి సందర్భంగా పూలె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు . విద్య, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బెజ్జరపు పావని భానుచందర్, ఉప సర్పంచ్ చాట్ల జనార్దన్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

**నాగేంద్ర నగర్‌లో:** నాగేంద్ర నగర్‌లో కూడా పూలె జయంతిని ఘనంగా నిర్వహించారు. పూలె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కులానిర్మూలన స్త్రీ విద్య కోసం ఆయన సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్, ఉప సర్పంచ్, మహిళా సంఘ సభ్యులు, యువత పాల్గొన్నారు.

**తడపాకలలో:** తడపాకల గ్రామంలో పూలె జయంతి సందర్భంగా గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పూలె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, యువజన సంఘాలు పాల్గొన్నారు.




# సింగరేణిలో జ్యోతిరావు పూలే జయంతి.

**కమాన్ పూర్ నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 11.**

సింగరేణి సంస్థ రామగుండం రీజియన్ -2 ఏరియా వర్క్ లో మహాత్మ జ్యోతిరావు పూలే 199 వ జయంతి వేడుకలు సింగరేణి బిసి ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. అర్జీ టు ఏరియా వర్క్ షాప్ లో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వర్క్ షాప్ డీజీఎం రామ్ రెడ్డి మరియు ఇంజనీర్ జ్ఞాన సంబందన్ మరియు సంజీవ్ కుమార్ మరియు రమేష్ మరియు టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ ఆయిలీ శ్రీనివాస్ మరియు ఏఐటీయూసీ పిట్ సెక్రటరీ నారాయణ మరియు ఐ ఎన్ టి యు సి పిట్ సెక్రెటరీ వంగ సురేష్ మరియు హెచ్ఎంఎస్ ఫిట్ సెక్రెటరీ రాంప్రసాద్ మరియు ఏఐటియుసి అసిస్టెంట్ పిట్ సెక్రటరీ సంజీవ్ మరియు ఐ ఎన్ టి యు సి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ ప్రవీణ్ కుమార్ టీబీజీకేఎస్ అసిస్టెంట్ పిట్ సెక్రెటరీ సురేందర్ మరియు జనగాం సతీష్ మరియు రామారావు బుద్ధార్తి బాపు, మరియు అమ్ముల శ్రీనివాస్, మల్లేశ్వరరావు, ఆనుమ రాయమల్లు, రవీందర్, మాతంగి సతీష్ మరియు వివిధ సంఘాల నాయకులు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మత్తు పదార్థాల నిర్మూలనకు సమిష్టి కృషి అవసరం





## డి-అడిక్షన్ సెంటర్ ను సందర్శించిన ఎస్పీ, ఎమ్మెల్యే.

**జగిత్యాల ప్రతినిధి: నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 11 :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జగిత్యాల జిల్లాలో మత్తు పదార్థాల వినియోగాన్ని నిర్మూలించేందుకు, వ్యసనానికి గురైన వ్యక్తులను తిరిగి సాధారణ జీవన విధానంలోకి తీసుకురావడానికి హెల్త్, పోలీస్ శాఖలు సమిష్టిగా కృషి చేయాలని ఎస్పీ, ఎమ్మెల్యే సూచించారు. హెల్త్, పోలీస్ శాఖలు సంయుక్తంగా చేపడుతున్న కార్యక్రమాలలో భాగంగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న డి-అడిక్షన్ సెంటర్‌ను సందర్శించారు.

**ఈ సందర్భంగా జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ...**

ప్రస్తుత సమాజంలో డ్రగ్స్ సమస్య ఒక పెద్ద సవాలుగా మారిందని, దీన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ప్రత్యేకంగా "ఈగల్ టీం"ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ బృందం ద్వారా డ్రగ్స్ నియంత్రణ, అవగాహన కార్యక్రమాలు, పర్యవేక్షణ చర్యలు మరింత బలోపేతం చేయబడుతున్నాయని వివరించారు .మత్తు పదార్థాల వినియోగం వలన ఆరోగ్య సమస్యలు మాత్రమే కాకుండా కుటుంబ సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు, నేరాలకు దారితీసే పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఎస్పీ పేర్కొన్నారు. డ్రగ్స్ నిర్మూలన అనేది కేవలం లా అండ్ ఆర్డర్ సమస్య మాత్రమే కాదని ఇది ఒక సామాజిక, ప్రజా ఆరోగ్య సమస్యని స్పష్టం చేశారు. దీన్ని పూర్తిస్థాయిలో నిర్మూలించాలంటే అన్ని వర్గాల ప్రజలు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా యువత ఈ వ్యసనాలకు గురికాకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజంలోని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మత్తు పదార్థాలు వ్యక్తి జీవితాన్ని పూర్తిగా దెబ్బతీసే ప్రమాదకరమైన అలవాటు అని పేర్కొంటూ, డి-అడిక్షన్ సెంటర్ అనేది వ్యసనానికి గురైన వారికి ఒక రెండవ అవకాశమని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని సూచించారు. జిల్లాలో మత్తు పదార్థాల సరఫరా, రవాణా, విక్రయాలపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారని, ఎవరైనా ఇటువంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు ఎక్కడైనా మత్తు పదార్థాల వినియోగం లేదా విక్రయాలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. ఈ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ... యువత దేశానికి అతి పెద్ద సంపద అని, యువత సన్మార్గంలో నడవడం చాలా అవసరమని పేర్కొన్నారు. యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా మంచి మార్గంలో నడుచుకుంటూ తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని సూచించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రెండు ప్రత్యేక వార్డులను డి-అడిక్షన్ సెంటర్‌గా ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సెంటర్‌లో ఎంత సీరియస్ కేసులైనా సమర్థవంతంగా చికిత్స అందించే నైపుణ్య వైద్యులు అందుబాటులో ఉన్నారని పేర్కొన్నారు. చికిత్సతో పాటు అవసరమైన మందులు, సేవలు ప్రభుత్వం తరపున ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. యువత బాగుంటేనే దేశం బాగుంటుందని, యువత మత్తు పదార్థాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పాఠశాల, కళాశాలలో యాంటీ డ్రగ్స్ కమిటీలను ఏర్పాటు చేసి డ్రగ్స్ వల్ల కలిగే దుష్ప్రభావాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయంలో ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి పనిచేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మత్తు పదార్థాల నిర్మూలన వాటి వల్ల కలిగే దుష్పరిణామాలపై నిర్వహించిన వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఎస్పీ, ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులు, సర్టిఫికెట్లు ప్రధానం చేశారు.

ఈ కార్యక్రమంలో వైద్యులు, పోలీస్

# ఓసీ1లో ఘనంగా జ్యోతిబా పూలే 199వ జయంతి.

-మహనీయుల ఆలోచనలు ఆశయాలకు అందరూ కలిసి పని చేయాలి

బీసీ ఓబిసి వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు, ఎస్టేట్ అధికారి కన్నవేణి ఐలయ్య

ఐఎన్టీయూసీ కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్

**కమాన్ పూర్ నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 11.**

భారతదేశంలో మహిళా విద్య, కుల నిర్మూలన, మరియు అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన సామాజిక విప్లవకారుడు, సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలను సింగరేణి ఆర్జీ3 ఓసీ1 ఆపరేషన్స్ సైట్ ఆఫీస్ నందు ఘనంగా నిర్వహించారు. జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలు పూలమాల అలంకరించి వారి సేవలను కొనియారు. గని మేనేజర్ రావుల పాపయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అధితిగా పాల్గొన్న బీసీ ఒ ఓబిసి వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు ఎస్టేట్ అధికారి కన్నవేణి ఐలయ్యతో పాల్గొన్న ఐఎన్టియూసి కేంద్ర కమిటీ కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ మాట్లాడుతూ జ్యోతిబా పూలే సేవలను కొనియాడుతూ, మహనీయుల ఆలోచనలు, ఆశయాలకు అనుగుణంగా అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. అధికారులు కోట రమేష్, జీవి సత్యనారాయణ, ఏ మధు, కోక సాయి స్వరూప్, వివిధ కార్మిక సంఘం నాయకులు సల్ల శేఖర్, అల్లం తిరుపతి, సాతిని నాగరాజు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# బహుజనుల విద్యాప్రదాత , సంఘసంస్కర్త , మహాత్మ.జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు - టీ జీ ఓ అసోసియేషన్ ఖమ్మం

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ఏప్రిల్ 11**

తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో బహుజనులకు ఆశాజ్యోతి, విద్యాప్రదాత, మహాత్మా జ్యోతిరావు పూలే 119 వ జయంతిని పురస్కరించుకొని శనివారం టీజీవో భవనం నందు జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్ కొండపల్లి శేషు ప్రసాద్ ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికీ పూలమాల వేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి మాట్లాడుతూ, భారతదేశంలో మహిళలకు విద్య కావాలని కోరుచు అలాగే కుల నిర్మూలన కొరకు ఎన్నో ప్రయత్నాలు చేసి అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త. మహారాష్ట్రకు చెందిన ఆయన, భార్య శ్రీమతి సావిత్రిబాయి పూలే కూడా కలిసి బాలికలకు కూడా విద్య ఉంటేనే వారు అన్ని రంగాలలో ముందుకు పోతారని, మహిళ కోసం మొదటి సారిగా పాఠశాలను స్థాపించి.'సత్యశోధక్ సమాజ్' ఏర్పాటు చేసి, కుల వివక్షకు వ్యతిరేకంగా, సమ సమాజం కోసం నిరంతరం శ్రమించారని వారి వారసత్వాన్ని ఉనికి పుచ్చుకొని వారి అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీజీవో కార్యవర్గ సభ్యులు హరీష్, మేకల గోపాలకృష్ణ, ఎన్ శ్రీనివాసరావు భాస్కర్ భగవాన్ నాయక్ తాజుద్దీన్, ఫణి కుమార్, అంతోటి తిరుపతిరావు, క్రిష్ణ కిరీటి, తదితరులు హాజరై పూలే చిత్రపటానికి పూలమాల వేయడం జరిగింది.



# టిడిపి కార్యాలయంలో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ఏప్రిల్ 11**

తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు, అనంతరం హడ్ హాక్ కమిటీ సభ్యులు కేతినేని హరీష్, మీగడ రామారావు, లు సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ... మహాత్మ జ్యోతిరావు పూలే మహారాష్ట్రకు చెందిన గొప్ప భారతీయ సంఘ సంస్కర్త, విద్యావేత్త, సామాజిక విప్లవకారుడు స్త్రీ విద్య, దళిత సాధికారత, అంటరానితన నిర్మూలన కోసం ఆయన తన జీవితాన్ని అంకితం చేశారని తన భార్య సావిత్రిబాయి ఫూలే తో కలిసి 1848లో పూణేలో బాలికల కోసం పాఠశాలను స్థాపించారని, వారే దేశానికి మొట్ట మొదటి పంతులు పంతులమ్మ గా మారి దేశానికి వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ ఉపేందర్, చింతనిప్పు నాగేశ్వరరావు, కన్నెటి పృధ్వీ, కోటేశ్వరరావు, మల్లెంపాటి రాము, కొండబాల అశోక్, దామాల శివ, కావూరి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.




# సన్ షైన్ పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

**చండూరు మండలం ఏప్రిల్ 11**

నల్గొండ జిల్లా చండూరు మున్సిపాలిటీ లోని సన్ షైన్ పాఠశాలలో ప్రీ ప్రైమరీ పూర్తి చేసిన విద్యార్థిని విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే ను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్న ప్రీ ప్రైమరీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రైమరీ విద్యాభ్యాసాన్ని వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రారంభం కాబోతుంది కావున వారు ప్రైమరీ విద్యా స్థాయిలోనే క్రమశిక్షణ ఆలోచన విధానం నడవడిక అదేవిధంగా చదువులోనూ ముందంజలో ఉంటూ సన్ షైన్ పాఠశాల యొక్క పేరును దినదినాభివృద్ధి చేయాలని అదేవిధంగా వారి తల్లిదండ్రుల యొక్క ఆశయాలను అందుకోవాలని అన్నారు.ప్రీ ప్రైమరీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహణ ద్వారా ఒక నూతన ఒరవడిని సృష్టించి విద్యార్థుల యొక్క భవిష్యత్తు నిర్మాణం గురించి వారికి వివరించడం జరిగింది.భావి భారత ఉత్తమ పౌరులుగా పేరు ప్రఖ్యాతులు పొందాలంటే ఇప్పటినుండే పట్టుదలగా అనుకున్నది సాధించడం కోసం కష్టపడాలని నిరంతరం మన లక్ష్యాన్ని చేరుకోవడానికి కావలసిన అవగాహనను పెంపొందించుకోవాలని అన్నారు.గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా ప్రీ ప్రైమరీ విద్యార్థులు మాట్లాడుతూ పాఠశాలలో చేరిన తొలినాలలో భయంగా ఉన్న ప్రీ ప్రైమరీ విద్యను పూర్తి చేసుకున్న సందర్భంగా ఆ భయాన్ని నిర్భయంగా మార్చుకొని భవిష్యత్తు నిర్మాణం కోసం కరస్పాండెంట్ సూచనలను తూచా తప్పకుండా పాటిస్తామని అన్నారు.అదేవిధంగా మా ప్రీ ప్రైమరీ విద్యను మధుర జ్ఞాపకాలతో పూర్తిచేసే విధంగా సహకరించిన టీచర్లకు కరస్పాండెంట్ కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మ వెంకన్న, ప్రిన్సిపాల్ రవికాంత్ కార్యక్రమ నిర్వాహకులు రమేష్,లతీఫ్ పాషా,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# త్రివేణి లో సామాజిక సంస్కర్త జ్యోతిరావు పూలే ఘనంగా జయంతి వేడుకలు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ఏప్రిల్ 11**

త్రివేణి ఉన్నత పాఠశాలలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ అంటరానితనం మరియూ కుల నిర్మూలన కై పాటుపడిన సామాజిక సంస్కర్త అని వారు చేసిన సేవలను కొనియాడారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే తన అనుచరులతో కలిసి 1873 సెప్టెంబర్ 24న "సత్యశోధక్ సమాజ్"స్థాపించి అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేశారు, అలాగే ప్రస్తుత సమాజంలో అందరూ కలిసికట్టుగా ఉండాలని కుల, మత రహిత సమాజంలో మనమంతా ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ ముస్తఫా, స్వప్న క్యాంపస్ ఇంచార్జ విక్టర్ చార్లెస్ ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ సందీప్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు అమ్మడం పూర్తిగా నిషేధం

## జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు/నల్గొండ ఏప్రిల్ 11**

నల్లగొండ పట్టణం క్లాక్ టవర్ సెంటర్లో శనివారం ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా నిర్వహిస్తున్నఆరోగ్య వారోత్సవం సందర్భంగా డ్రగ్స్ కంట్రోల్ రెగ్యులేటరీ స్ట్రేన్తెనింగ్ డే జిల్లా డ్రగ్స్ కంట్రోల్ పరిపాలన విభాగం, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ,తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో,పోలీస్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన మత్తు పదార్థాల నిర్మూలన అవగాహన ర్యాలీని నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ మాట్లాడుతూడ్రగ్స్ వినియోగం సమాజానికి పెద్ద ముప్పుగా మారుతోందని,ముఖ్యంగా యువతను దారి తప్పించే ప్రమాదం ఉందని అన్నారు. మత్తు పదార్థాల నివారణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా 300 మందికి పైగా విద్యార్థులు, డ్రగ్ లైసెన్స్ హోల్డర్లు పాల్గొని మత్తు మందుల వినియోగం, నకిలీ మందుల నియంత్రణ, ఆంటీబయాటిక్ నిరోధకత వంటి కీలక అంశాలపై అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. మందుల కొనుగోలు సమయంలో క్యూఆర్ కోడ్ వెరిఫికేషన్ వంటి సాంకేతిక పద్ధతులను ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు.ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు అమ్మడం పూర్తిగా నిషేధమని, ఫార్మసీలు ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా పాటించాలని కలెక్టర్ హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. డ్రగ్స్ నియంత్రణలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయడం వల్ల మంచి ఫలితాలు వస్తాయని పేర్కొంటూ,ప్రజల సహకారం కూడా అత్యంత అవసరమని తెలిపారు.ఈ ర్యాలీలో మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి,మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి,ఏ ఎస్ పి రమేష్,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్,జిల్లా డ్రగ్స్ ఇన్స్పెక్టర్ సిహెచ్ సంపత్, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ నేత నరసింహ రావు,విద్యార్థులు, అధికారులు, పాల్గొన్నారు.




# సుల్తానాబాద్ మినీ ట్యాంక్ బండ్ ఏర్పాటుకు తెలంగాణ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

- నెరవేరిన సుల్తానాబాద్ ప్రజల చిరకాల స్వప్నం
- మినీ ట్యాంక్ బండ్ గా సుల్తానాబాద్ ఊర చెరువు
- ఉత్తర్వులు జారీచేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం
- ఫలించిన ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే విజయరమణ రావు కృషి

**సుల్తానాబాద్ ఏప్రిల్-11 నేషనలిస్ట్ వాయిస్**



ఇచ్చిన మాట నిలబెట్టుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు, గత ప్రభుత్వ హయాంలో సుల్తానాబాద్ పట్టణంలో అభివృద్ధికి నోచుకోని ఊర చెరువుకు ఎట్టకేలకు మహర్దశ లభించి. ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఇచ్చిన మాట ప్రకారం ఊర చెరువును మినీ ట్యాంక్ బండ్ గా సుందరీకరణ చేసేందుకు ఎనిమిది కోట్ల డెబ్బై ఏడు లక్షల యాభై వేల రూపాయలు మంజూరి చేయించారు. ఈ మేరకు తాజాగా రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి ఈ శ్రీధర్ జీవో నూట డెబ్బై ద్వారా ఉత్తర్వులు జారీ చేసినట్టు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,చాలా కాలంగా ఊర చెరువును అభివృద్ధి చేస్తామని గతంలోని పాలకులు మాయ మాటలు చెప్పి పబ్బం గడుపుకున్నారు. దీంతో రాను రాను చెరువు కట్టకు బుంగలు ఏర్పడి ప్రమాదకర పరిస్థితికి ఏర్పడింది. అలాగే సాగునీటి స్థిరీకరణ కూడా కుంటుపడింది. రైతులు చాలాకాలంగా ఇబ్బందులు పడుతూ అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వానికి మొరపెట్టుకున్నప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. ఈ క్రమంలో ఎన్నికల్లో మేము ఇచ్చిన హామీ మేరకు చెరువును మినీ ట్యాంక్ బండ్ గా అభివృద్ధి చేసేందుకు పట్టుదలతో కృషిచేసి నిధులు మంజూరు చేయించడం జరిగిందని వెంటనే టెండర్లు పిలిచి పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. సుల్తానాబాద్ మినీ ట్యాంక్ బండ్ నిర్మాణానికి నిధుల మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి నీటిపారుదల ఆహార పౌర సరఫరాల శాఖ మాత్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు లకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా సుల్తానాబాద్, సుగ్లాంపల్లి, కందునూరుపల్లె తో పాటు చెరువు కింద పంట పొలాలు సాగు చేసే వివిధ గ్రామాల రైతాంగానికి శుభాకాంక్షలు తెలియజేశారు. చెరువు కట్ట ఆధునికరణ వల్ల సాగునీటి స్థిరీకరణతో పాటు సుల్తానాబాద్ పట్టణంలో బావుల్లో సైతం నీటి నిలువలు పెరుగుతాయని ఎమ్మెల్యే విజయరమణ రావు తెలిపారు. సుల్తానాబాద్ పట్టణ అభివృద్ధిలో భాగంగా ఈ చెరువును అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో ప్రజల ఆశీస్సులతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని ఆయన ధీమా వ్యక్తం చేశారు.మినీ ట్యాంక్ బండ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేపించినందుకు సుల్తానాబాద్ ప్రాంత ప్రజలు పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలు ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు..

# రాష్ట్ర ప్రభుత్వ "దళిత రత్న" అవార్డు గ్రహీత కోటపాటి రుక్మారావుకు సన్మానం

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ఏప్రిల్ 11**

షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ మరియు మహనీయుల జయంతోత్సవ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 5వ తేదీన హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో నిర్వహించిన కార్యక్రమంలో, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు రాష్ట్ర ప్రభుత్వ "దళిత రత్న" అవార్డు అందుకొని విశిష్ట గౌరవాన్ని పొందారు. ఈ సందర్భంగా జిల్లా డిప్యూటీ డైరెక్టర్ మరియు జిల్లా బిసి అభివృద్ధి అధికారి శ్రీమతి జి. జ్యోతి ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ, రుక్మరావు దళితరత్న అవార్డు పొందటం మనందరికీ గర్వకారణమని, రాష్ట్రస్థాయిలో ఖమ్మం జిల్లా ఖ్యాతిని ఇనుమడింపజేసినందుకు అభినందనలు తెలిపారు. ఈ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ విద్యార్థుల చదువుపట్ల వారి బాగోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ అందరు కూడా మంచి పేరు సంపాదించుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.డి. అస్లాం ఖాన్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం కార్యదర్శి నెల్లూరు నాగేశ్వరరావు, టీఎన్జీవోస్ ఈసీ మెంబర్ ఎన్. విజయ, టౌన్ సభ్యుడు కె. పవన్ కుమార్, అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్స్ గ్రేసమ్మ, వెంగళరావు, ఎస్సీ వెల్ఫేర్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ వెక్కిరాల, ఎం.డి. రహీమొద్దిన్, బీసీ వెల్ఫేర్ సూపరింటెండెంట్ ఎం. చంద్రశేఖర్, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు ఎస్. వెంకట్ రెడ్డి, కె. నరేందర్ రెడ్డి, ఆర్. నాగరాజు, క్లాస్-ఐవి కార్యదర్శి వెంకటరమణ, ఎస్సీ వెల్ఫేర్ ఉద్యోగులు రాకేష్, ఎం.డి. ఫాతిమా, ఆర్. రామదేవి, ఎం. విజయలక్ష్మి, టి. వెంకటేశ్వర్లు, ఎస్. రవి కిరణ్, రమ్య, డిపిఓ కళ్యాణ్ చక్రవర్తి, బిసి వెల్ఫేర్ ఉద్యోగులు రాజిత, శారద, శ్రావంతి, ఎల్. వెంకటేశ్వర్లు, హరీష్, మైనారిటీ ఉద్యోగులు పాషా తదితరులు పాల్గొన్నారు.



# పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు హాజరైన ఎమ్మెల్యే పాయం

## నిరుపేదల కుటుంబాలలో ఆత్మస్థైర్యం నింపడమే ప్రజాప్రభుత్వ అజెండా

## కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు వివరణిచ్చిన ఎమ్మెల్యే

**(నేషనలిస్ట్ వాయిస్) ఏప్రిల్ 11, పినపాక ప్రతినిధి.**

బూర్గంపహాడ్ మండల కేంద్ర పరిధిలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల నిమిత్తమై గౌతాపురం గ్రామ వేదికగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ సందర్శన, కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ ప్రారంభం శిజూనియర్ కాలేజ్ -బాలికలురి అలాగే స్థానిక రెవిన్యూ కార్యాలయం నందు పేదింటి బిడ్డల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రజాప్రభుత్వం అడబిడ్డలకు సహాయర్ధంగా అందజేస్తున్న కళ్యాణలక్ష్మీ-షాదీ ముభారఖ్ పథకాలకు సంబంధించి సదరు అర్హులైన 452 మంది లబ్ధిదారులకు సుమారు 4బికోట్ల 52లక్షల పైచిలుకు విలువగల చెక్కలను స్థానిక అధికారులు మరియు ప్రజాప్రతినిధుల సమన్వయంతో సంబంధిత నిరుపేద లబ్దిదారులకు అందజేసిన నియోజకవర్గశాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు.



# ఐపీఎల్ సీజన్‌లో బెట్టింగ్‌కు పాల్పడితే కేసులు తప్పవు

## - బూర్గంపహాడ్ ఎస్ఐ. మేడ ప్రసాద్ హెచ్చరిక

**(నేషనలిస్ట్ వాయిస్) ఏప్రిల్ 11, పినపాక ప్రతినిధి.**



బూర్గంపహాడ్ తల్లిదండ్రులు కూడా ఈ సమయంలో వారి పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ ఉంచి ఇటువంటి వాటికి దూరంగా ఉంచే విధంగా ప్రయత్నం చేయాలి. అంతా అయిపోయిన తర్వాత బాధపడితే పోయింది తిరిగి రాదు అది ప్రాణమైన డబ్బైనా కావచ్చు ప్రధానంగా బూర్గంపహడ్ మండల పరిధిలో పారిశ్రామిక ప్రాంతమైన సారపాకలో బూర్గంపహడ్ ప్రధాన కేంద్రంలో అతిగా ఈ బెట్టింగ్ వ్యవహార నడుస్తుందని పారిశ్రామిక ప్రాంతంలో యువకులు ఎక్కువగా ఉండటంతో ఈ ప్రాంతంలో భారీగా బెట్టింగ్ నడుస్తుందని విశ్వాసనీయ సమాచారం గతంలో ఐపీఎల్ బెట్టింగ్ వ్యవహారంలో డబ్బులు నష్టపోవడంతో ఆత్మహత్యలు చేసుకున్న సంఘటన కూడా ఉన్నాయని అటువంటి పునరావృతం కాకుండా యువకులు బెట్టింగ్లకు దూరంగా ఉండాలని బూర్గంపహడ్ ఎస్ ఐ మేడ రమేష్ అన్నారుఐపీఎల్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో బెట్టింగ్ కార్యకలాపాలపై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తామని బూర్గంపహడ్ ఎస్ఐ మేడ ప్రసాద్ హెచ్చరించారు. . ఐపీఎల్ మ్యాచ్‌ల సందర్భంగా కొందరు వ్యక్తులు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ మార్గాల్లో అక్రమ బెట్టింగ్ నిర్వహించే అవకాశాలు ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.బెట్టింగ్‌లో పాల్గొనడం చట్టవిరుద్ధమని, ఇలాంటి కార్యకలాపాల్లో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. ముఖ్యంగా యువత తాత్కాలిక లాభాల కోసం ఇలాంటి చట్టవ్యతిరేక పనుల్లో పాల్గొనకూడదని సూచించారు.తమ పరిసరాల్లో ఎవరైనా బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రజల సహకారంతోనే ఇటువంటి అక్రమ కార్యకలాపాలను అరికట్టగలమని ఎస్ఐ మేడ ప్రసాద్ తెలిపారు.ఐపీఎల్ సీజన్ సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

# పినపాక, కరకగూడెం మండలాలకు కొత్త పిన్ కోడ్

**(నేషనలిస్ట్ వాయిస్) ఏప్రిల్ 11, పినపాక ప్రతినిధి.**

పినపాక, కరకగూడెం మండలాల పిన్ కోడ్ మార్పు జరిగినట్లు పోస్టల్ ఐపీఓ రామ్మూర్తి వెల్లడించారు. శుక్రవారం పినపాకలో జరిగిన పోస్టల్ కార్యాలయ ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడారు. ఇప్పటివరకు వాడుకలో ఉన్న 507117 స్థానంలో ఇకపై 507113 పిన్ కోడ్ అమల్లోకి వచ్చిందని స్పష్టం చేశారు.వినియోగదారులు, ప్రజలు తమ ఉత్తర ప్రత్యుత్తరాలు, పోస్టల్ బట్వాడాల కోసం భవిష్యత్తులో కొత్త పిన్కోడ్నే ఉపయోగించాలని ఆయన సూచించారు.




# సంఘసంస్కర్త, సామాజిక తత్వవేత్త , తరతరాలకు మార్గదర్శిగా నిలిచిన మహనీయులు మహాత్మ జ్యోతిరావు పూలే

## జయంతి వేడుకల్లోబిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడికృష్ణారెడ్డి.

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

భారతదేశ అగ్రశ్రేణి సంఘసంస్కర్త, సామాజిక తత్వవేత్త , తరతరాలకు మార్గదర్శిగా నిలిచిన మహనీయులు మహాత్మ జ్యోతిరావు పూలే అని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కొనియాడారు.బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా శాఖ ఆధ్వర్యంలో, కరీంనగర్ లోని కోతిరంపుర్ లోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద వారి పూల మాలలు వేసి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ సామాజిక ఆసమానతలు తొలగించి, దీన జనుల జీవితాలలో వెలిగి నింపిన గొప్ప సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే అని తెలిపారు. ముఖ్యంగా కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడు, స్త్రీలు చదువుకోవాల్సిందేనని పట్టు పట్టి ప్రత్యేక స్కూల్ ఏర్పాటుచేసిన గొప్ప నేత మహాత్మ జ్యోతిరావు పూలే అన్నారు. బడుగు బలహీన పీడిత వర్గాలకు ఎల్లప్పుడూ అండగా నిలిచి చరిత్రలో నిలిచిపోయిన పోరాటయోధుడు మహాత్మ జ్యోతిరావు పూలే అన్నారు, ప్రధానంగా మహాత్మా జ్యోతిరామహాత్మా భౌతికంగా ప్రపంచాన్ని వదిలి 136 ఏళ్లయినా బడుగుల మేలు కోసం పూలే పడిన ఆరాటం ఇప్పటికీ స్ఫూర్తిని పంచుతుందన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే గొప్ప సంఘసంస్కర్తే కాదు నైతిక స్థైర్యం, నిరంతర సత్యాన్వేషణ, సామాజిక శ్రేయస్సు పట్ల అచంచలమైన అంకితభావానికి ఆయన జీవితం నిలువుటద్దంలా నిలుస్తుందన్నారు . దేశానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఆ మహనీయుడి జయంతి సందర్భంగా పూలే సేవలను దేశం స్మరించుకుంటుందన్నారు. ఆ మహనీయుని జయంతి సందర్భంగా బిజెపి జిల్లా శాఖ పక్షాన మహాత్మ జ్యోతిరావు పూలే కు ఘన నివాళులు అర్పిస్తున్నట్లు ఆయన చెప్పారు. పూలే అడుగుజాడల్లో , ఆయన చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని ముందు కొనసాగాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో కరీంనగర్ మేయర్ కోలగానీ శ్రీనివాస్ , డిప్యూటీ మేయర్ సునీల్ రావు బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శిలు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ ,మాడ వెంకట్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు సాయిని



మల్లేశం , ఓబిసి మోర్చ జిల్లా అధ్యక్షులు దులం కళ్యాణ్ కార్పొరేటర్ లు బోయినపల్లి ప్రవీణ్ రావు ,ఎన్నాశీ ప్రకాష్ ,బండ రమణ రెడ్డి, మాసం గణేష్ , ఏపీపీ చంద్ర , .సొగాని కొమురయ్య, కర్రే అనిల్ ,చొప్పరి జయశ్రీ ,దేశి శిల్పా, తాటి ప్రభావతి, పెద్దపల్లి శ్రీలేఖ, నాంపల్లి శ్రీనివాస్, పొన్నం మొండయ్యా, జోన్ కన్వీనర్ లు తణుకు సాయికృష్ణా, జాడి బాల్ రెడ్డి ,పాదం శివరాజ్ ,అవుదుర్తి శ్రీనివాస్ , ఆకుల రాజేందర్, గుజ్జ శ్రీనివాస్, అడి చేర్ల రాజు, పెద్దపల్లి జితేందర్ ,గుంజేటి శివ కుమార్, వెంకట రమణ, బల్బీర్ సింగ్ ,కచ్చా కాయల రాజు తదితరులు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయంలో జనగణన సెన్సస్ తనిఖీలు - కలెక్టర్ కోయ శ్రీహర్ష

**సుల్తానాబాద్, ఏప్రిల్-11 నేషనలిస్ట్ వాయిస్**

సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయంలో జరుగుతున్న జనగణన సెన్సస్ రెండు వేల ఇరవై ఆరు కార్యక్రమాన్ని పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అసద్ మాదిగ నిర్వహిస్తున్న సర్వే ప్రక్రియను పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనగణన ప్రక్రియను ఖచ్చితత్వంతో, పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ప్రతి ఇంటి వివరాలను సమగ్రంగా నమోదు చేయాలని, ఎటువంటి పొరపాట్లు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్,మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ , వైస్ చైర్మన్ అంతటి పుష్పలత, కౌన్సిలర్ లు,గాజుల రాజమల్లయ్య, ఊట్ల వరప్రదీప్, చింతల రాజు, వేగోళం పద్మ అబ్బయ్య గౌడ్, మున్సిపల్ మేనేజర్ అలీమోద్దీన్,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు..




# అంబేద్కర్ జయంతి కీ అందరు ఆహ్వానితులే

## కదలిరండి కలసిరండి కన్నులపండగల జరుపుకుందాం

**దండేపల్లి ఏప్రిల్ -11(నేషనలిస్ట్ వాయిస్)**

ఏప్రిల్ 14న జరిగే డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా దండేపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించాలని నిర్ణనించుకొని ప్రజలు పెద్ద ఎత్తున జన సమీకరణకు శనివారం ఆహ్వాన పత్రిక లు అందజేస్తూ వేడుకల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని, ఆయన ఆశయాలను స్మరించుకుంటూ వేడుకలను ఘనంగా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. భారీ బైక్ ర్యాలీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, మరియు విగ్రహాల వద్ద నివాళులర్పించడం ద్వారా సామాజిక న్యాయం, సమానత్వం యొక్క ప్రాముఖ్యతను చాటిచెప్పాలని కోరుతూ మండలం లోని ప్రతి గ్రామంలోని ఈ చారిత్రాత్మక వేడుకలలో దళిత, గిరిజన, ప్రజా సంఘాల నాయకులు మరియు అధికారులు ప్రజలు ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి. ఆహ్వాన పిలుపునిచ్చారు ఈకార్యక్రమం లింగంపెల్లి బాపు బచ్చల సుభాష్ కొండ నరేష్ ఇసాక్ ఆరెపల్లి రమేష్ పాల్గొన్నారు





# సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే 200 వ జయంతి ఉత్సవాలు

చారకొండ బాబు (ఎన్,హెచ్,ఆర్,సి)ఎన్జీవో

దళిత రత్న అవార్డు గ్రహీత బచ్చలకూర స్వామి

అంబేద్కర్ యువజన సంఘం నాయకులు బండారు స్వామి

**చిన్నంబావి మండలం నేషనలిస్ట్ వాయిస్**



చిన్నంబావి మండల కేంద్రంలోని చారకొండ బాబు ఎన్ హెచ్ ఆర్ సి ఎన్జీవో పాల్గొని జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసారు. ఈ సందర్భంగా చారకొండ బాబు ఎన్ హెచ్ ఆర్ సి ఎన్జీవో మాట్లాడుతూ సమాజంలో సమానత్వం, విద్య, మహిళా సాధికారత కోసం మహాత్మా జ్యోతిబా పూలే చేసిన కృషి వెలకట్టలేనిదని, ప్రముఖ సంఘసంస్కర్త, మహిళా విద్య మరియు దళిత హక్కుల కోసం పోరాడిన యోధుడు జ్యోతిరావు పూలే 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్రలో జన్మించారు. జ్యోతిరావు పూలే జయంతి ప్రత్యేకతలు సామాజిక ఉద్యమం, అంటరానితనం కుల వ్యవస్థ నిర్మూలన కోసం ఆయన కృషి చేశారు. మహిళా విద్య 1848 సంవత్సరంలో పూణేలో తన భార్య సావిత్రిబాయి పూలతో కలిసి బాలికల కోసం మొదటి పాఠశాలను ప్రారంభించారు. సత్యశోధక్ సమాజ్,1873 సెప్టెంబర్ 24న సత్యశోధక్ సమాజ్ సత్య అన్వేషకుల సంఘం స్థాపించి సమానత్వం కోసం పోరాడారు. కాబట్టి ఆయన ఆశయ సాధన కోసం అందరూ పనిచేయాలని చారకొండ బాబు ఈ సందర్భంగా పేర్కొన్నారు. శనివారం మహాత్మా జ్యోతిబా పూలే 200వ జయంతి సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు. బచ్చలకూర స్వామి మాట్లాడుతూ పూలే మహోన్నత సేవలను స్మరించుకున్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప సామాజిక సంస్కర్త అని పేర్కొన్నారు. మహిళలకు విద్య అందించడంలో పూలే ముందుండి పోరాటం చేసి తొలి బాలికల పాఠశాలను స్థాపించారని గుర్తుచేశారు. సమాజంలో ఉన్న కులవివక్ష, అన్యాయాలపై ఆయన నిరంతరం పోరాడుతూ సమాన హక్కుల కోసం కృషి చేశారని వివరించారు. పూలే ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని, ఆయన చూపిన దారిలో నడవడం ద్వారా సమాజంలో సమానత్వం సాధ్యమవుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ విద్యను ఆయుధంగా చేసుకుని అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. బండారి స్వామి మాట్లాడుతూ యువత పూలే గారి స్ఫూర్తితో సమాజానికి సేవ చేయాలని సూచించారు. విద్య అందరికీ సమానంగా అందాలి అనే లక్ష్యంతో పూలే అనేక పాఠశాలలను స్థాపించడం గొప్ప విషయం అని అన్నారు. భార్య సావిత్రిబాయి పూలే సహకారంతో మహిళా విద్యాభివృద్ధికి బలమైన పునాది పడిందని గుర్తుచేశారు. సమాజంలో వెనుకబడిన వర్గాలకు ఆత్మగౌరవం పెంపొందించే దిశగా పూలే ఆలోచనలు ఎంతో ప్రేరణనిస్తాయని చెప్పారు. ప్రతి ఒక్కరు పూలే జీవితం నుండి స్ఫూర్తి పొందుతూ సమానత్వం, సామాజిక న్యాయం కోసం కృషి చేయాలని పిలుపునిచారు. ఈ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయితీ అనుమతులు లేకున్నా నోటీసులు అంటించిన

ఐ డోంట్ కేర్ అంటున్న బ్రదర్స్

జనరేటర్ గూడౌన్లకు హైవే రోడ్డు సైతం మింగేశారు

నోటీసులు అంటించి చేతులు దులుపుకున్న పంచాయతీ సెక్రటరీ


నోటీసులు అంటించి సైలెంట్ గా ఉండటానికి గల కారణాలు ఏంటి

అని ప్రజలు గుసగుసలు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 11.**

లక్ష్మీదేవి పల్లి మండలం లోతువాగు పంచాయతీ పరిధిలో అనుమతులు లేకుండా ముస్తాబు అవుతున్న జనరేటర్ గూడశీ పంచాయతీ అనుమతులు లేకపోయినా సదరు భూమికి ఎటువంటి పేపర్లు లేకపోయినా పని మాత్రం ఆగదు అంటున్న బ్రదర్స్ హైవే రోడ్డు కబ్జాలకు గురవుతున్న చూసి చూడనట్టుగా అధికారులు నిద్రమత్తులో మునిగి తేలుతున్నారు అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారు అంటే ఎవరి ముడుపులు వారికి చేరాయి అని అనుకుంటున్నా ప్రజలు జిల్లా స్థాయిలో అధికారులు కదిలి కబ్జాలకి పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించాలి అని ప్రజా సంఘాలు ప్రజలు కోరుతున్నారు







# ఉపాధి బాటలో ఆరుట్ల విద్యార్థులు వృత్తి విద్యలో భాగంగా సమ్మర్ ఇంటర్న్షిప్ విజయవంతం

**ఇబ్రహీంపట్నం, 11 ఏప్రిల్ నేషనలిస్ట్ వాయిస్**

రంగారెడ్డి జిల్లా, మంచాల మండల పరిధిలోని ఆరుట్ల ప్రభుత్వ మోడల్ కాలేజీకి చెందిన ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం వృత్తి విద్య (రిటైల్ ట్రేడ్) విద్యార్థులకు నిర్వహించిన సమ్మర్ ఇంటర్న్షిప్ కార్యక్రమం విజయవంతంగా పూర్తైంది. విద్యార్థులలో ప్రాయోగిక నైపుణ్యాలను పెంపొందించేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా నిలిచింది.ఈ కార్యక్రమంలో భాగంగా మొత్తం 15 మంది విద్యార్థులు 10 రోజులపాటు ఇంపారడైజ్ షాపింగ్ మాల్ ఇతర రిటైల్ సంస్థల్లో ప్రత్యక్ష శిక్షణ పొందారు. ఈ శిక్షణలో కస్టమర్ హ్యాండ్లింగ్, బిల్లింగ్ విధానం, స్టాక్ మేనేజ్‌మెంట్, ప్రొడక్ట్ డిస్ప్లే, విక్రయ నైపుణ్యాలు వంటి ముఖ్యమైన అంశాలపై అనుభవాన్ని సంపాదించారు. ప్రాక్టికల్ పరిజ్ఞానం ద్వారా విద్యార్థులు వాస్తవ పని పరిస్థితులను అర్థం చేసుకుని, తమ సామర్థ్యాలను మెరుగుపరుచుకునే అవకాశం పొందారు. ఈ సమ్మర్ ఇంటర్న్షిప్ ద్వారా విద్యార్థులు తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని, భవిష్యత్తులో ఉపాధి అవకాశాలను సులభంగా అందిపుచ్చుకునే స్థాయికి చేరుకుంటారని కాలేజీ ప్రిన్సిపాల్ సుప్రియ వృత్తి విద్య ఉపాధ్యాయులు మెండు రాజవర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు.విద్యార్థులు కూడా ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని, తమకు లభించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ప్రతి రోజు కొత్త విషయాలను నేర్చుకుంటూ తమ భవిష్యత్తు లక్ష్యాల వైపు ముందుకు సాగుతున్నారు. ఇంత మంచి కార్యక్రమాన్ని విద్యార్థులకు అందిస్తున్న జాయింట్ డైరెక్టర్ వెంకట నర్సమ్మ కి, తెలంగాణ వొకేషనల్ కోఆర్డినేటర్ నాగేశ్వర్ రావు కి, సమగ్ర శిక్ష విభాగానికి తెలంగాణ ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా, ప్రభుత్వ మోడల్ స్కూల్ విద్యార్థులకు ఇలాంటి విలువైన అవకాశాన్ని కల్పించిన ఇంపారడైజ్ షాపింగ్ మాల్ ఛైర్మన్ చింతల నర్సింహా ని ప్రిన్సిపాల్, కోర్డినేటర్ అభిషేక్ రెడ్డి వృత్తి విద్య ఉపాధ్యాయులు మెండు రాజవర్ధన్ రెడ్డి విద్యార్థులు సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.



# అటవీ క్షేత్రధికారి వి శ్రీనివాస్ రావు నోటీసులు ఇచ్చిండ్రు చేతులు దులుపుకుండ్రు

### అటవి భూము రెండు ఎకరాలు మింగేశారు

### మా వెనక రాజకీయం ఉంది మా మా పాల డైరీ కి నేనే రాణి అంటున్న సుధారాణి

### మా భూమిలో పనులు ఆగవు అంటున్న సుధారాణి రమేష్ సన్నాఫ్ నాగరాజు లు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 11.**

లక్ష్మీదేవి పల్లి మండలం లోతువాగు గ్రామపంచాయతీ లో నోటీసులో ఉన్న పూర్తి వివరణ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము అటవీ శాఖ వి. శ్రీనివాసరావు అటవీ క్షేత్రధికారి కొత్తగూడెం లేక సంఖ్య 09 / 2026 కొత్తగూడెం తేదీ 7/ 3/ 2026 నోటీసు=03ఇందుమూలముగా గౌరవరపు సుధారాణి ఔ/శీ రమేష్ లోతు వాగు గ్రామం వయస్సు 49 కులము వైశ్యులు మండలం లక్ష్మీదేవి పల్లి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలియజేయునది ఏమనగా!

మీరు అటవీ భూమిలో అనుమతి లేకుండా అక్రమ కట్టడం నిర్మిస్తున్నారు అని భావించి తేదీ 13. 02.2025 మరియు25.02.2026 నా మీకు నోటీసులు ఇవ్వబడింది కానీ దానికి మీరు ఎటువంటి జవాబు తెలియపరచినందున (స్పందించలేకపోవడం) వలన మూడవ నోటీస్ జారీ చేయుచున్నాము ఇట్టి భూమిపై మీ దగ్గర ఏదైనా యాజమాన్య హక్కు పత్రం ఉన్నచో( 03 )రోజులలో అటవీ క్షేత్రాధికారి కొత్తగూడెం కార్యాలయం కు అందించగలరు అప్పటివరకు అటవీశాఖ అనుమతి లేకుండా ఎటువంటి నిర్ణయం పనులు చేయరాదు అని ఇచ్చాము అయినను మీరు ఎలాంటి ధ్రువపత్రం సమర్పించకుండా మరల తదుపరి నిర్ణయం చేస్తున్నారు అని మా దృష్టికి వచ్చింది కావున మరల ఎలాంటి తదుపరి నిర్ణయం చేయలన్నా స్థలం యొక్క దృవపత్రం చూపించి ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ఇచ్చే ఆర్డర్ ప్రకారం తదుపరి నిర్ణయం చేయవలెను లేనిచో అటవీ చట్ట ప్రకారం శిక్ష అర్హులు.మీరు అటవీ భూమిలో అనుమతి లేకుండా ప్రవేశించుట మరియు అటవీ భూమిలో అక్రమ కట్టడం వలన నిర్మించుట చట్టరీత్యా నేరము కావున. ఖ/రా 20 (1) జ(×శ) తెలంగాణ అటవీ చట్టం, 1967 ప్రకారము నేరం. కావున జైలు శిక్షకు అర్హులవుతారు. కావున ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా అటవీ మండలాధికారి, కొత్తగూడెం ఆదేశాల ప్రకారం ఇట్టి భూమిలో ఎటువంటి అక్రమ కట్టడంలో నిర్వహించినచో ఖ/రా 20(4) తెలంగాణ అటవీ చట్టం,1967 ప్రకారము తొలగించబడును మరియు జప్తు చేయబడును. కావున ఇ ట్టి అటవీ భూములలో ఎటువంటి నిర్మాణాలు చేయరాదు. కావున అటవీ అధికారులకు సహకరించి పర్యావరణ పరిరక్షణ కోసం పాటుపడగలరని








తెలియజేయడమైనది.ఈ యొక్క నోటీసుకు ప్రజలు గ్రామస్తులు పెద్దలు లీడర్లు అందరూ సహకరించగలరు అటవీ చట్టం భూముల విషయాల్లో ఎవరు అడ్డుపడ్డ వారు శిక్ష అర్హులు

# మండ్ల ఈశ్వరయ్య నాయుడు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన

### గ్రామ సర్పంచ్ మాదగౌని కవిత ప్రభంజన్ గౌడ్

**చిన్నంబావి మండలం నేషనలిస్ట్ వాయిస్**

చిన్నంబావి మండల పరిధిలోని అమ్మాయి పల్లి గ్రామంలో గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఈశ్వరయ్య నాయుడు హాస్పటల్లో చికిత్స పొందుతూ ఇంటికి రావడం జరిగింది. ఇంటిదగ్గర తీవ్ర అస్వస్థకు గురై మృతి చెందారు. గ్రామ సర్పంచ్ మాదగౌని కవిత ప్రభంజన్ గౌడ్ వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ వారి కుటుంబానికి ఎల్లవేళల అందుబాటులో ఉంటూ అన్ని రకాలుగా ప్రభుత్వపరంగా ఆ కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇస్తూ ఆ కుటుంబాన్ని, కుటుంబసభ్యులను ఓదార్చారు. అలాగే వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాధగౌని కవిత ప్రభంజన్ గౌడ్, వార్డు సభ్యులు ధర్గయ్య, పావని కవేందర్ గౌడ్, నాయకులు మోహన్ గౌడ్, సుకుమార్, గాశేర్ల నాయుడు, కృష్ణయ్య నాయుడు, గోవర్ధన్ గౌడ్, రాకేష్ గౌడ్, వెంకటయ్య మరియు వారి కుటుంబ సభ్యులను తదితరులు పరామర్శించి మనోధైర్యం కల్పించారు.



# ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**వెల్గటూర్ ఏప్రిల్11 (నేషనలిస్ట్ వాయిస్)**

వెల్గటూర్ మండలంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ రేగుంట నర్సయ్య ఆధ్వర్యంలో పూలతో నివాళ్ళు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి మోకెనపల్లి సతీష్ మాదిగ ఆలాగే మెరుగు నరేష్ గౌడ్, స్థానిక సర్పంచ్ బండమీద కవిత గోపి,మూగల సతీష్, ఓరగంటి రాజయ్య ఎనగందుల నరేష్,ధర్మాజీ గణేష్,వేల్పుల రవి, చిత్త రాజయ్య తతితరులు పాల్గొన్నరు.



# సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే 200 వ జయంతి ఉత్సవాలు

### బిజెపి పార్టీ కొల్లాపూర్ ఇన్చార్జ్ ఎల్లేని సుధాకర్ రావు జిల్లా జనరల్ సెక్రటరీ జగ్గారెడ్డి శ్రీధర్ రెడ్డి

### మండల అధ్యక్షులు బొగ్గు కురుమయ్య

**చిన్నంబావి మండలం నేషనలిస్ట్ వాయిస్**

చిన్నంబావి మండల కేంద్రంలోని మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి కొల్లాపూర్ తాలూకా బిజెపి పార్టీ ఇన్చార్జి ఎల్లేని సుధాకర్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసారు. ఈ సందర్భంగా ఎల్లేని సుధాకర్ రావు మాట్లాడుతూ సమాజంలో సమానత్వం, విద్య, మహిళా సాధికారత కోసం మహాత్మా జ్యోతిబా పూలే చేసిన కృషి వెలకట్టలేనిదని, ప్రముఖ సంఘసంస్కర్త, మహిళా విద్య మరియు దళిత హక్కుల కోసం పోరాడిన యోధుడు జ్యోతిరావు పూలే 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్రలో జన్మించారు. జ్యోతిరావు పూలే జయంతి ప్రత్యేకతలు సామాజిక ఉద్యమం, అంటరానితనం కుల వ్యవస్థ నిర్మూలన కోసం ఆయన కృషి చేశారు. మహిళా విద్య 1848 సంవత్సరంలో పూణేలో తన భార్య సావిత్రిబాయి పూలతో కలిసి బాలికల కోసం మొదటి పాఠశాలను ప్రారంభించారు. సత్యశోధక్ సమాజ్,1873 సెప్టెంబర్ 24న సత్యశోధక్ సమాజ్ సత్య అన్వేషకుల సంఘం స్థాపించి సమానత్వం కోసం పోరాడారు. కాబట్టి ఆయన ఆశయ సాధన కోసం అందరూ పనిచేయాలని బిజెపి పార్టీ తాలూకా ఇన్చార్జి ఎల్లేని సుధాకర్ రావు పేర్కొన్నారు. శనివారం మహాత్మా జ్యోతిబా పూలే 200వ జయంతి సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి పార్టీ తాలూకా ఇన్చార్జ్ ఎల్లేని సుధాకర్ రావు హాజరై మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జగ్గారి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ పూలే మహోన్నత సేవలను స్మరించుకున్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప సామాజిక సంస్కర్త అని పేర్కొన్నారు. మహిళలకు విద్య అందించడంలో పూలే ముందుండి పోరాటం చేసి తొలి బాలికల పాఠశాలను స్థాపించారని గుర్తుచేశారు. సమాజంలో ఉన్న కులవివక్ష, అన్యాయాలపై ఆయన నిరంతరం పోరాడుతూ సమాన హక్కుల కోసం కృషి చేశారని వివరించారు. మండల అధ్యక్షులు బొగ్గు కురుమయ్య మాట్లాడుతూ పూలే ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని, ఆయన చూపిన దారిలో



నడవడం ద్వారా సమాజంలో సమానత్వం సాధ్యమవుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ విద్యను ఆయుధంగా చేసుకుని అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. యువత పూలే గారి స్ఫూర్తితో సమాజానికి సేవ చేయాలని సూచించారు. విద్య అందరికీ సమానంగా అందాలి అనే లక్ష్యంతో పూలే అనేక పాఠశాలలను స్థాపించడం గొప్ప విషయం అని అన్నారు. భార్య సావిత్రిబాయి పూలే సహకారంతో మహిళా విద్యాభివృద్ధికి బలమైన పునాది పడిందని గుర్తుచేశారు. సమాజంలో వెనుకబడిన వర్గాలకు ఆత్మగౌరవం పెంపొందించే దిశగా పూలే ఆలోచనలు ఎంతో ప్రేరణనిస్తాయని చెప్పారు. ప్రతి ఒక్కరు పూలే జీవితం నుండి స్ఫూర్తి పొందుతూ సమానత్వం, సామాజిక న్యాయం కోసం కృషి చేయాలని పిలుపునిచారు. ఈ సమావేశం లో మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి జగ్గారెడ్డి శ్రీధర్ రెడ్డి, తాలూకా కన్వీనర్ శ్రీనివాస్ యాదవ్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు భరత్, జిల్లా కిషన్ మోర్చా కార్యదర్శి శేఖర్ గౌడ్, రాష్ట్ర కౌన్సిలింగ్ మెంబర్ సందు రమేష్, మండల ప్రధాన కార్యదర్శి సంపత్, గణేష్ రెడ్డి, భగవంతు, కిరణ్ వెంకటన్న, కాలూర్ మాజీ సర్పంచ్ నాగేంద్రం, గూడెం శివ, కోళ్ల ఆంజనేయులు, లింగస్వామి, రామకృష్ణ, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పాలాభిషేకంతో కృతజ్ఞతలు తెలిపిన నాయకులు

**సుల్తానాబాద్, ఏప్రిల్-11 నేషనలిస్ట్ వాయిస్**

ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు ఆశీస్సులతో సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణంలోని ఊరు పెద్ద చెరువును మినీ ట్యాంక్ బండ్గా అభివృద్ధి చేయుటకు ఎనిమిది కోట్ల డెబ్బై ఏడు లక్షల యాభై వేల నిధులు విడుదల చేయడం పట్ల ముఖ్యమంత్రి, రేవంత్ రెడ్డి మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు లకు కృతజ్ఞతలు తెలియజేస్తూ మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ మాట్లాడుతూ, సుల్తానాబాద్ పట్టణ అభివృద్ధికి ఈ నిధులు ఎంతో దోహదం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ వైస్ చైర్మన్ అంతటి పుష్పలత కౌన్సిలర్ లు ఈర్ల స్వరూప శేఖర్, గాజుల రాజమల్లయ్య, చింతల రాజు, ఉట్ల వరప్రదీప్, మాజీ కౌన్సిలర్, దున్నపోతుల రాజయ్య, ఎండి రఫీక్, పల్ల సురేష్, అమిరి శెట్టి రాజలింగం, పన్నాల రాములు, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మోబిన్, కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ వేగోళం అబ్బయ్య గౌడ్ అమిరి శెట్టి తిరుపతి, శ్రీగిరి శ్రీనివాస్, సాయిరి మహేందర్, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు..






# యువతీ,యువకులు డ్రగ్స్ కు దూరంగా ఉండాలి

### తొర్రూరు డీఎస్పీ క్రిష్ణ కిషోర్. సీఐ గణేష్

### ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ ధరించాలి

### హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మంగళ పెల్లి హుస్సేన్

**తొర్రూరు డివిజన్ ఏప్రిల్ 11 (నేషనలిస్ట్ వాయిస్)**

శనివారం మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రం లో హుమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా డివిజన్ కమిటీ కమిటీ అధ్యక్షుడు పల్లెర్ల రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మంగళ పెల్లి హుస్సేన్ స్థానికడిఎస్పిక్రిష్ణకిషోర్ ,తొర్రూర్ సిఐ గణేష్ టీం సభ్యులు సే నో టు డ్రగ్స్ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ప్రతి యువతి యువకులు డ్రగ్స్ కి దూరంగా ఉండి కుటుంబాలనురక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఇదే కాకుండా ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరిస్తూ క్షేమంగా తిరిగి ఇంటికి వెళ్లాలని రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరూ పోలీసు వారి సూచనలు పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షుడు ఉమేష్ టీం సభ్యులు కుంభం.మహేష్ కుమార్ గౌడ్,మల్లెపాకఅనిల్, మల్లేష్,తదితరులుపాల్గొన్నారు.




# బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హామ్యా నాయక్ కుమార్తె వివాహ మహోత్సవం

### నూతన దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

### టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రాజేందర్రెడ్డి

**తొర్రూరు ఏప్రిల్ 11(నేషనలిస్ట్ వాయిస్)**

తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హామ్యా నాయక్ కుమార్తె వివాహ మహోత్సవం వరంగల్ జిల్లా ఉప్పరిపల్లి క్రాస్ సమీపంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్లో ఘనంగా జరిగింది. ఈ శుభవేళలో పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డిపాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతనదంపతులకుశుభాకాంక్షలుతెలియజేస్తూ, వారి దాంపత్య జీవితం ఆనందంగా,ఆయురారోగ్యాలతో నిండిపోవాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో కలిసి కొంతసేపు గడిపి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హామ్యా నాయక్,కుటుంబసభ్యులతోఆనందాన్ని పంచుకున్నారు.ఈ వేడుకకు ప్రాంతీయ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బంధువులు మరియు స్నేహితులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన దంపతులనుఆశీర్వదించారు.



# అక్షరాస్యతకు జ్యోతిబా పూలే ఎనలేని కృషి

## - సర్పంచ్ బొల్లి జయంతి వెంకట కృష్ణ

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్, ఏప్రిల్ 11.**

మహిళా అక్షరాస్యతకు కృషి చేసిన మహోన్నత వ్యక్తి జ్యోతిబా పూలే అని జగ్గుతండా సర్పంచ్ సర్పంచ్ బొల్లి జయంతి వెంకట కృష్ణ అన్నారు. జ్యోతి బా పూలే జయంతిని పురస్కరించుకొని శనివారం పంచాయతీలో పూలే దంపతుల విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ జయంతి మాట్లాడుతూ మాట్లాడుతూడ మహిళల కోసం సతీ మణి సావిత్రి భాయి పూలే తో కలిసి మొట్ట మొదటి పాఠశాలను నెలకొల్పిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు.సమాజంలో సమానత్వం, విద్య, న్యాయం కోసం జీవి తాన్ని అంకితం చేసిన మహాయోధుడు అని తెలిపారు. ప్రధానంగా మహిళల విద్యకు ఆయన చేసిన సేవలు అపూర్వమైనవని పేర్కొన్నారు. అణగారి న వర్గాలకు న్యాయం చేయాలని లక్ష్యంతో సత్యశోధ కు సమాజా న్ని స్థాపించారని గుర్తు చేశారు.ఒక మహాను భావుడిని గుర్తు చేసు కోవడం మాత్రమే కాద ని, ఆయన చూపిన మార్గాన్ని అనుసరించడం అందరి బాధ్యత అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుంజ వీరస్వామి,వార్డు సభ్యులు వట్టం సావిత్రి,కంద్రాతి యాకేష్,ఈసం పావని,మక్కల దుర్గారావు,తేజవత్ రాఘవేంద్ర,గ్రామ పంచాయతీ సెక్రటరీ, గ్రామ పెద్దలు,బీసీ సంఘాల నాయకులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఎవరి వాటా ఎంత....?

**లక్ష్మీదేవి పల్లి మండల పంచాయతీ లో బహుళ అంతస్తులు కట్టడాల వెనుక ఎంపీడీవో శ్రీనివాసుడి లీల**

**మండల ప్రజా పరిషత్ కార్యాలయం పక్కనే బహుళ అంతస్తు**

**ఏజెన్సీ లో 1/70 యాక్ట్ చట్టాలు కూని....?**

**లక్ష్మీదేవి పల్లి పంచాయతీ లో బహుళ అందస్తులు కట్టడాల వెనుక ఉన్నది పంచాయతీ సెక్రటరీ**

**బహుళ అంతస్తులు కడుతున్న అధికారులు ఆపడం లేదు అంటే**

**అధికారులకు ఎన్ని ముడుపులు అందాయో అని ప్రజలు గుసగుసలుఆడుతున్నారు...?**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 11.**

లక్ష్మీదేవి పల్లి మండలం లక్ష్మీదేవి పల్లి పరిసరాల్లోని గిరిజన ప్రాంతాలు ఇప్పుడు అక్రమ నిర్మాణాలకు అడ్డాగా మారుతున్నాయి. గిరిజనుల హక్కులను రక్షించాల్సిన 1/70 చట్టం, ఐటిడిఏ నిబంధనలు ఇక్కడ కేవలం కాగితాలకే పరిమితమవుతున్నాయి. కళ్ళముందే భారీ బహుళ అంతస్తుల భవనాలు వెలుస్తున్నా, ఎమ్మార్వో ఎంపీడీవో పంచాయతీ సెక్రెటరీ బహుళ అంతస్తులు కడుతున్న నిద్రమత్తు వీడని ఎమ్మార్వో అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వెనుక భారీ స్థాయిలో అవినీతి హస్తం ఉందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనేతరులు భూములు కొనడం లేదా భారీ కట్టడాలు చేపట్టడంపై కఠినమైన నిషేధాలు ఉన్నాయి. కానీ, కొందరు బడా వ్యాపారస్తులు గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని, బినామీ పేర్లతో భూములను ఆక్రమించి కోట్లాది రూపాయల విలువైన వాణిజ్య సముదాయాలను, అపార్ట్మెంట్లను నిర్మిస్తున్నారు. కేవలం పైస్థాయి ఒత్తిళ్లతోనే ఈ అక్రమ సామ్రాజ్యం విస్తరిస్తోంది. స్థానిక రెవెన్యూ, పంచాయతీ రాజ్ మరియు ఐటిడిఏ అధికారులు క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఈ ఉల్లంఘనలను చూసీచూడనట్లు వదిలేస్తున్నారు. అక్రమ కట్టడాలకు నోటీసులు ఇవ్వాల్సింది పోయి, వాటికి మౌలిక వసతులు కల్పించడంలో చూపిస్తున్న ఉత్సాహం వెనుక ఉన్న మతలబు ఏమిటని గిరిజన సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. మరోవైపు, ఎన్నికల సమయంలో గిరిజన హక్కుల గురించి గొంతు చించుకునే ప్రజాప్రతినిధులు, ఈ అక్రమ నిర్మాణాల విషయంలో మౌనం వహించడం వారి ద్వంద్వ నీతికి నిదర్శనంగా నిలుస్తోంది. వీరి అండదండలు లేనిదే ఇంతటి భారీ నిర్మాణాలు సాధ్యం కాదన్నది బహిరంగ రహస్యం. నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న ఈ భవనాల వల్ల డ్రైనేజీ వ్యవస్థ చిన్నాభిన్నం అవుతోంది. భవిష్యత్తులో వరదలు సంభవిస్తే ఈ ప్రాంతం జలమయం అయ్యే ప్రమాదం ఉంది. గిరిజనుల భూములను, వారి సంస్కృతిని కాపాడాల్సిన రాజ్యాంగ విహిత చట్టాలు ఇక్కడ తుంగలో తొక్కబడుతున్నాయి. ప్రభుత్వం వెంటనే ప్రత్యేక విచారణా కమిటీని ఏర్పాటు చేసి, లక్ష్మీదేవి పల్లి మండలం లక్ష్మీదేవి పల్లి పంచాయతీ ఏజెన్సీ పరిధిలో గత ఐదేళ్లలో నిర్మించిన అన్ని బహుళ అంతస్తుల భవనాల అనుమతులను తనిఖీ చేయాలి. అక్రమంగా నిర్మించిన






వాటిని తక్షణమే కూల్చివేయడమే కాకుండా, సహకరించిన అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. లేనిపక్షంలో ఏజెన్సీ వ్యాప్తంగా గిరిజన గర్జన తప్పదని

# ఘనంగా జ్యోతిరావ్ పూలే జయంతి వేడుకలు

**సుల్తానాబాద్, ఏప్రిల్-11 నేషనలిస్ట్ వాయిస్**

జ్యోతిబాపూలే నూట తొంభై తొమ్మిదవ జయంతి వేడుకలు స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద మహనీయుల జయంతోత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు న్యాతరి ప్రభాకర్, న్యాయ సలహాదారులు కోడం అజయ్, గౌరవ సలహాదారులు న్యాతరి శ్రీనివాస్, పలువురు మాట్లాడుతూ, జ్యోతిరావు పూలే సమాజంలోని అడుగు వర్గాలు జ్ఞానాన్ని పొందేందుకు విద్య యొక్క ప్రాముఖ్యతను చాటి చెప్పేందుకు తమ యొక్క జీవితాలను ధారబోసి నేడు మహనీయులయ్యారని స్పష్టం చేశారు. సమాజంలో అట్టడుగు వర్గాలకు ఎస్సీ ఎస్టీలకు విద్య ద్వారానే అన్ని సాధ్యం అవుతాయని, తన భార్య సావిత్రిబాయి పూలే ద్వారా మొట్టమొదటిసారి పాఠశాలలు ఏర్పాటు చేసి విద్యను అందించారని, ఎన్నో అవమానాలు ఎదుర్కొని విద్యను అందించి ఆదర్శంగా నిలిచారన్నారు. అలాంటి మహనీయుల అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని వారి ఆశ సాధన కోసం కృషి చేయాలని సూచించారు. జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే విగ్రహాలను సుల్తానాబాద్ లో ఏర్పాటు చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ జయంతోత్సవ కమిటీ ఉపాధ్యక్షులు చిలుక రాజేశం ఆరేపల్లి రాహుల్ ఆరేపల్లి రాకేష్ ప్రధాన కార్యదర్శి కన్నూరి ప్రభాకర్, ముఖ్య సలహాదారు మాజీ ఎంపీటీసీ సభ్యులు సంకేనపల్లి లక్ష్మణ్, మాజీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కల్వల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ సభ్యులు తిప్పారపు దయాకర్, ఆరేపల్లి ఇలా రావు, ఎనగందుల నాంపల్లి,గొర్రె వెంకటస్వామి, తాళ్లపల్లి లక్ష్మణ్, ఆరేపల్లి రాజేష్, తదితరులు పాల్గొన్నారు..



# జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన పెద్దినేని

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,ఏప్రిల్ 11.**



మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా జిల్లా కిసాన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెద్దినేని వెంకటేశ్వరరావు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలు అమూల్యమని పేర్కొన్నారు. సమానత్వం, విద్యా విస్తరణ, మహిళల సాధికారత కోసం పూలే చేసిన కృషి నేటికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు.ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ మహనీయుని జయంతి సందర్భంగా ఆయన ఆశయాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పెద్దినేని అన్నారు.

# కొత్తగూడెం నియోజకవర్గం కేటీపీఎస్ వద్ద ఆర్టిజన్ కార్మికుల సమ్మెకు కోనేరు చిన్ని మద్దతు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 11.**

పాల్వంచ మండలంలోని కేటీపీఎస్ కర్మాగారం ఎదుట తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్స్ & ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఆర్టిజన్ మరియు కాంట్రాక్ట్ కార్మికులు నిర్వహిస్తున్న సమ్మెకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ (చిన్ని) సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా కోనేరు చిన్ని మాట్లాడుతూ, కార్మికుల వద్దకు వెళ్లడం, వారి సమస్యలను తెలుసుకోవడం, వాటి పరిష్కారం కోసం కలిసి పోరాడటం తనకు చిన్నప్పటి నుంచే అలవాటు అని చెప్పారు. 1998లో ఇదే తరహా సమ్మెల సమయంలో తన తండ్రి మాజీ ఎమ్మెల్యే కోనేరు నాగేశ్వరరావు 1200 మందికి పైగా కార్మికులను ఒకేసారి శాశ్వత ఉద్యోగాల్లోకి తీసుకున్నారని గుర్తు చేశారు.గతంలో జరిగిన ప్రతి సమ్మెలో తాను కార్మికుల పక్షాన నిలిచానని, వారి న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఎప్పటికప్పుడు పోరాడుతున్నానని పేర్కొన్నారు. కార్మికులపై అనవసరంగా నోటీసులు ఇచ్చి బెదిరింపులకు పాల్పడితే సహించబోమని హెచ్చరించారు. ఇప్పటికే కార్మికుల సమస్యలను ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలకు ఫోన్ ద్వారా వివరించానని తెలిపారు. వారు కూడా సానుకూలంగా స్పందించి త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో ఉన్నప్పటికీ, రెండు మూడు రోజుల్లో కార్మికులతో చర్చించి న్యాయం చేసే దిశగా చర్యలు తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.కార్మికుల శాశ్వతీకరణ, నివాసాలు, వైద్య సదుపాయాలు వంటి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి తప్పనిసరిగా పరిష్కారం సాధిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల రంగారావు, కార్పొరేటర్లు భవిత, హోలీ శ్రీను, నూకాల సరిత, దంతబోయిన నరేష్, హరిహరన్ యాదవ్, రవి రాంబాబు, నాయకులు జొన్నాడ కృష్ణ, రషీద్, మల్జార్ తదితరులు పాల్గొన్నారు.






# పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి

## - సర్పంచ్ సరస్వతి రాందాస్ నాయక్

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,ఏప్రిల్ 11.**

సామాజిక తత్వవేత్త మహాత్మా జ్యోతిబా పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సింగారం సర్పంచ్ సపవత్ సరస్వతి రాందాస్ నాయక్ అన్నారు.జ్యోతి రావు పూలే 200వ జయంతి సందర్భంగా సింగారం పంచాయతి కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సరస్వతి రాందాస్ మాట్లాడుతూ సామజిక చైతన్యం కోసం పూలే చేసిన సేవలు ఆదర్శమన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చుంచు అనిల్ కుమార్,చెరుకుపల్లి మనీషా అశోక్,బాధవత్ లల్యా నాయక్, గుగులోత్ బద్రు నాయక్,గ్రామ నాయకులు చెరుకుపల్లి రవి, గుగులోత్ మహేష్ నాయక్,గుగులోత్ వెంకటేష్,గుగులోత్ వీరన్న,గుగులోత్ సురేష్,బానోత్ శంకర్, బాబురావు,వంశీ,గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ కోదండరామాలయంలో రామకోటి ప్రారంభం

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,ఏప్రిల్ 11.**

బయ్యారం మండల కేంద్రంలోనీ రామాలయ కమిటీ ఆధ్వర్యంలో రామకోటి ప్రారంభం రాయడం మొదలైందని ఆలయ అర్చకులు సుదర్శన చార్యులు శనివారం తెలిపారు.ఈ రామ కోటి రాయాలనుకునే ఆలయానికి వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చని తెలిపారు.రామ రామ అని కోటి సార్లు రాయడాన్నే "రామకోటి" అంటారని, ఈ రెండక్షరాల నామం రాయడం వల్ల ఎన్నో జన్మల పుణ్యం కలుగుతుంది అర్చకులు తెలిపారు.రామకోటి రాయడం ముక్కోటి ఏకాదశి, ప్రతి నెలలో వచ్చే పునర్వసు నక్షత్రం, ఏకాదశి, పౌర్ణమి లేదా మంగళ, గురువారాల్లో, కార్తీక మాసం, మాఘ మాసం, వైశాఖ మాసాల్లోని ముఖ్యమైన రోజుల్లో రామకోటి రాయడం మొదలుపెట్టే విశేష ఫలాలు అందుతాయని సుదర్శన చార్యులు తెలిపారు.ప్రశాంతమైన వాతావరణంలో కూర్చుని మూడు సార్లు రామా రామా రామా అని నాలుగోసారి రామ అని రాయవలెను, మనసులో ఎటువంటి ఇతర విషయాలు గుర్తుకు రాకుండా రాముని గురించి ఎక్కువగా ఆలోచిస్తూ, రామనామం రాయాలని,రామకోటి పూర్తయ్యేంతవరకు ఆ రామకోటి పుస్తకాలు పూజామందిరంలో ఉంచాలి.రామకోటి పూర్తయిన తర్వాత ఆ పుస్తకాలను పట్టుకుని వెళ్ళి అయోధ్య రామ మందిరంలో సమర్పిస్తామని ఆలయ అర్చకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొల్లా వెంటటేశ్వరరావు,పెద్దినేని వెంటటేశ్వరరావు,బుచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.



# నిమ్మగడ్డ మల్లికార్జున్ కుటుంబాన్ని పరామర్శించిన ఇల్లందు ఎమ్మెల్యే

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్, ఏప్రిల్ 11.**

నిమ్మగడ్డ మల్లికార్జున్ చిన్న కుమార్తె కొంగర నర్మద గత కొద్దిరోజుల క్రితం కన్నుమూసిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,కొత్తపేట సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్ తో కలిసి శనివారం హైదరాబాద్ మియాపూర్ లోని నిమ్మగడ్డ మల్లికార్జున్ స్వగృహానికి వెళ్లి శోకతప్తులైన వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని,తీవ్ర సంతాపాన్ని తెలియజేశారు.నర్మద చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించినట్లు ప్రవీణ్ నాయక్ తెలిపారు.ఎమ్మెల్యే వెంట ఇల్లందు మార్కెట్ చైర్మన్ రాంబాబు,ఉప సర్పంచ్ రావి వీరభద్రరావు,ఎమ్మెల్యే పిఆర్ఓ రాజేష్,నిమ్మగడ్డ రాంబాబు,పెండ్యాల బ్రహ్మయ్య,రాము, పెండ్యాల పవన్ తదితరులు పాల్గొన్నారు.



# హిందువుల ఐక్యత జాతీయ సమైక్యతకు, దేశ రక్షణకు, సామాజిక సామరస్యానికి పునాది

## - ఆర్ఎస్ఎస్ విభాగ్ కార్యవాహ పాక సత్యనారాయణ

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**




హిందువుల ఐక్యత , జాతీయ సమైక్యతకు, దేశ రక్షణకు, సామాజిక సామరస్యానికి పునాది లాంటిదని ఆర్ఎస్ఎస్ విభాగ్ కార్యవాహ పాక సత్యనారాయణ జి అన్నారు. తిమ్మాపూర్ ఖండ పర్లపల్లి ఉప మండలం , శ్రీ సీతారామ లక్ష్మీ నరసింహ స్వామి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో శనివారం రోజున నల్లగొండలో హిందూ సమ్మేళనం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ప్రధాన వక్తగా హాజరైన ఆయన మాట్లాడుతూ హిందువుల ఐక్యత అనేది సనాతన ధర్మ పరిరక్షణకు, సామాజిక బలపరిస్థితికి అత్యంత ఆవశ్యకమన్నారు. కుల, ప్రాంతీయ విభేదాలను విస్మరించి, హిందువులందరూ ఒకే కుటుంబం గా భావించి, హిందూ ధర్మం , ఆధ్యాత్మిక విలువలు , సంస్కృతిని కాపాడుకోవడం ద్వారా ఐక్యత సాధ్యమవుతుందన్నారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఏర్పడి 100 సంవత్సరాల అవుతుందని , వందేళ్లు ఆర్ఎస్ఎస్ నిరంతరం దేశ హితం, మాతృభూమి సేవ కోసం , హిందూ సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణ కోసమే పనిచేసిందన్నారు. వందేళ్ళ ఉత్సవాలలో భాగంగా నేడు పంచ పరివర్తన్ దిశలో సమాజంలోకి వెళ్లే ప్రయత్నం చేసిందన్నారు. సామాజిక సమరత, మన సంస్కృతి సాంప్రదాయాలు, పర్యావరణ పరిరక్షణ, కుటుంబ ప్రబోధన్ , పౌర నియమావళి



అంశాలను ప్రజల్లోకి బలంగా తీసుకు వెళ్లేలా నేడు సంఘం పనిచేస్తుందన్నారు. జిల్లా సామాజిక సమరత మహిళా సహ ప్రముక్ తిపర్తి రమాదేవి , వేద పండితులు, పురోహితులు ఊరుమడ్ల శ్రీనివాస శర్మ,, సంకసానంద సరస్వతి స్వామి జీ లు మాట్లాడుతూ సనాతన ధర్మం, సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. దేశభక్తి, జాతీయభావం పెంపొందించుకోవాలని సూచించారు. విదేశీ ప్రభావాలను ఎదుర్కొనేందుకు సమాజంలో ఐక్యత అత్యంత అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆర్థో వైద్యులు శ్రీనివాస్ , సామాజిక సమరత తెలంగాణ ప్రాంత కార్యదర్శి పుల్లూరి రామారావు ఖండ కర్యవహ కుమార్, ఖండ కార్యకారిణి, ఉప మండల ప్రముఖులు, మర్క హరికృష్ణగౌడ్ , డి. ప్రదీప్ , ఉత్సవ సమితి బాధ్యులు లతోపాటు వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల నేతన్న అద్భుత సృష్టి

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11**

రెండు గ్రాముల బంగారం, వెండితో నల్ల విజయ్ రూపొందించిన చీరను ఆవిష్కరించిన కేటీఆర్.రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన ప్రముఖ చేనేత కళాకారుడు, 'చేనేత కళారత్న' అవార్డు గ్రహీత నల్ల విజయ్ మరో అద్భుతాన్ని ఆవిష్కరించారు. హైదరాబాద్‌కు చెందిన వ్యాపారవేత్త చెన్నారావు కోరిక మేరకు, కేవలం రెండు గ్రాముల బంగారం మరియు రెండు గ్రాముల వెండిని ఉపయోగించి బంగారు, వెండి పూలతో కూడిన అత్యంత ఆకర్షణీయమైన చీరను రూపొందించారు. సుమారు 25 రోజుల పాటు అహర్నిశలు శ్రమించి, ఐదున్నర మీటర్ల పొడవు, 48 ఇంచుల వెడల్పుతో ఈ కళాఖండాన్ని తీర్చిదిద్దారు. బంగారు మరియు వెండి తీగలతో నేసిన ఈ చీరను మాజీ మంత్రి శ్రీ కల్వకుంట్ల తారక రామారావు (ఖు=) చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా నల్ల విజయ్ మాట్లాడుతూ.. తనకు ఈ గొప్ప అవకాశాన్ని కల్పించిన కేటీఆర్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని వినూత్న ప్రయోగాలు చేస్తానని ధీమా వ్యక్తం చేశారు. సుమారు 85 వేల రూపాయల వ్యయంతో రూపొందించిన ఈ చీర ప్రస్తుతం అందరినీ మంత్రముగ్ధులను చేస్తోంది. సిరిసిల్ల నేతన్నల నైపుణ్యం మరోసారి అంతర్జాతీయ స్థాయి గుర్తింపును పొందుతోందని ఈ సందర్భంగా పలువురు కొనియాడారు.



## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11**

మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జ్యోతిరావు పూలే సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి సౌజన్య, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసాచారి, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, సిరిసిల్ల తహసీల్దార్ మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల వద్దకే విద్యుత్ అధికారులు, ప్రజా బాట కార్యక్రమం ద్వారా సమస్యల పరిష్కారం

**ఎన్పీడీసీఎల్ రాజన్న సిరిసిల్ల సూపరింటెండింగ్ ఇంజనీర్ బి. బిక్షపతి**

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11**

ప్రజల వద్దకే విద్యుత్ అధికారులు వెళ్లి వారి విద్యుత్ సమస్యలను నేరుగా క్షేత్రస్థాయిలో అర్థం చేసుకుని తక్షణ పరిష్కారం అందించేందుకు ప్రజా బాట కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎన్పీడీసీఎల్ రాజన్న సిరిసిల్ల సూపరింటెండింగ్ ఇంజనీర్ బి. బిక్షపతి తెలిపారు. శనివారం ఎల్లారెడ్డి పేట సెక్షన్ లోని దుమాల గ్రామంలో ప్రజాబాట కార్యక్రమంలో డివిజనల్ ఇంజనీర్ ఎన్ . అంజయ్యతో కలసి హాజరై రైతులతో నేరుగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ గ్రామంలోని రైతుల సమస్యలను విన్నారు. ఫీల్డ్ స్థాయిలో ఎదురవుతున్న సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి సూచించారు . అలాగే రైతులకు యూనిఫైడ్ సర్వీస్ లైన్ ఛార్జీలు (ఖూాజ)గురించి ఇతర 17 జిల్లాల మాదిరిగానే సిరిసిల్లలో కూడా ఖూాజ విధానాన్ని అమలు చేస్తున్నామని , దీనివల్ల సర్వీస్ కనెక్షన్ ఛార్జీలు సరళతరం చేయబడ్డాయని చెప్పారు . గతంలో వినియోగదారులు చెల్లించే ₹20,000 నుండి ₹60,000 వరకు ఉన్న ూ=జ ఛార్జీలను రద్దు చేశామని, వ్యవసాయ కనెక్షన్ల కోసం కేవలం కిలోవాట్‌కు ₹1,000 మాత్రమే చెల్లించాలని కోరారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామస్తులు తమ సమస్యలను నేరుగా అధికారులకు తెలియజేసుకునే అవకాశం కల్పించినందుకు ఆనందం వ్యక్తం చేశారు. అధికారులు ఇలాంటి కార్యక్రమాలు తరచూ నిర్వహించి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని కోరారు.




## అంగన్వాడీ కేంద్రంలో పోషన్ పక్వాడ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించిన సర్పంచ్ ముత్త సంజన మహేష్

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11**

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వేములవాడ మండలం చంద్రగిరి గ్రామ సర్పంచ్ ముత్త సంజన మహేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రం ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పోషక ఆహారాలు పిల్లలకు మరియు గర్భిణీ మహిళలకు ఎంతో మేలు చేస్తాయని చెప్పారు. అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఛైర్పర్సన్ మిరియా, పాఠశాల హెడ్ మాస్టర్ శ్రీలత, అంగన్వాడీ టీచర్ మంద పద్మ, తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# "చలో ఆంధ్రప్రదేశ్" విజయవంతం తిరువూరులో భారీ సభ

**భద్రాద్రి బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 11**



ఎన్సీపీ పార్టీ ఎన్డీఏ మహాకూటమి ఎన్వైసీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం గోపాలపురం ఎస్ఎన్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన "చలో ఆంధ్రప్రదేశ్" సభ విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నేషనల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్వైసీ మరియు ఆంధ్రప్రదేశ్ & ఒడిశా రాష్ట్రాల ఇన్‌చార్జ్ అయిన మద్దిశెట్టి సామేలు సభను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి వేలాదిమంది మహిళలు, ఎన్సీపీ పార్టీ కార్యకర్తలు భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ మద్దిశెట్టి సామేలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సభను విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించిన తేనేటి ఇమాన్యుయేలు, వెంకటరత్నం, తిరుపతిరావు, గాంధీ ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ పార్టీ సమావేశంలో సుమారు 1000 మంది మహిళ కార్యకర్తలు, అలాగే పెద్ద సంఖ్యలో యువకులు ఎన్సీపీ పార్టీ ఎన్వైసీలో చేరారు. ముఖ్యమైన క్యాడర్‌కు కండువాలు వేసి పార్టీలోకి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ నుంచి రాజులపాటి ఐలయ్య, పుట్టబంతి హరిబాబు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి గుడివాడ, విజయవాడ, నందిగామ, మైలవరం, తిరువూరు, కంచికచర్ల, జగ్గయ్యపేట నియోజకవర్గాల నుంచి భారీగా కార్యకర్తలు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మీడియా సెల్ఎన్సీపీ పార్టీ ఎన్డీఏ మహాకూటమి ఎన్ వై సి



# డీ అడిక్షన్, కౌన్సెలింగ్ కేంద్రం ప్రారంభం

**జీజీహెచ్ లో ప్రారంభించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే**

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ వారోత్సవాల్లో ఏర్పాటు చేసిన డీ అడిక్షన్ కౌన్సెలింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే తో కలిసి శనివారం ప్రారంభించారు. అలాగే డెడికేటెడ్ సెమీ ఐసీయూ వార్డును ప్రారంభించి.. అక్కడ అందించే సేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా డ్రగ్స్ తో కలిగే నష్టాలపై అవగాహన రోజు సందర్భంగా జిల్లా కేంద్రంలోని జీజీహెచ్ లో ప్రారంభించామని తెలిపారు. డ్రగ్స్ నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపు నిచ్చారు. డ్రగ్స్ తో కలిగే నష్టాలపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.

**కోర్టు నిర్మాణ పనుల పరిశీలన**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నూతన కోర్టు భవన పనులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శనివారం పరిశీలించారు. పనుల పురోగతి పై ఆరా తీసి.. ఆర్ అండ్ బీ అధికారులకు పలు సూచనలు చేశారు. పనుల్లో వేగం పెంచాలని సూచించారు. కార్యక్రమంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత, ఆర్ ఎంఓ డాక్టర్ సంతోష్ కుమార్, తహసీల్దార్ మహేష్ కుమార్, ఆర్ అండ్ బీ అధికారులు, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బార్ అధ్యక్షుడు, సెక్రటరీ లకు సన్మానం

**మెట్ పల్లి నేషనలిస్ట్ వాయిస్(ఏప్రిల్11)**

ఇటీవల నూతనంగా ఎన్నికైన మెట్ పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలేటి రాంరెడ్డి, జనరల్ సెక్రటరీ నల్ల రాజేందర్ లకు మీడియాషన్ టీమ్ ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ, మీడియాషన్ టీమ్ కి తన వంతు ప్రోత్సాహం, సహకారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మీడియాషన్ టీమ్ కో ఆర్డినేటర్లు ఒజ్జెల శ్రీనివాస్, బక్కూరి రమేష్, తునికి వేణు గోపాల్, పసునూరి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.



## మల్లెల కమలమ్మ కి నివాళ్ళు అర్పించిన భూక్యా సురేష్ నాయక్

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ఏప్రిల్ 11**



శనివారం. ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ 30 వ వార్డు మదర్ తెరెస్సా కాలనీ కి చెందిన మల్లెల కమలమ్మ అనారోగ్య కారణం గ మృతి చెందిన విషయం స్థానిక కాంగ్రెస్ నాయకుల ధ్వారా తెలుసుకొని కమలమ్మ గృహానికి వెళ్లి పూలమాల వేసి నివాళ్ళు అర్పించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్. వారి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపి, మనోధైర్యం గ ఉండాలని, ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ వారి కుటుంబానికి అండగా ఉంటుంది అని భరోసా ఇచ్చారు. నిరుపేద కుటుంబం కావటం తో అంత్యక్రియల నిమిత్తం తన సొంత నిధుల నుండి 5,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారితో పాటు భద్రా చారీ,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656